# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LGTV

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,238 | పేజీలు -12 | ఆదివారం -28 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094




## మార్కెట్లోకి 'మేడిన్ ఆంధ్ర' బంగారం..
## కర్నూలులో అమ్మకాలు ప్రారంభం

- 'మేడిన్ ఆంధ్ర' పేరుతో మార్కెట్లోకి వచ్చిన బంగారం
- కర్నూలు జిల్లా జొన్నగిరి గనుల నుంచి ఉత్పత్తి ప్రారంభం
- ఏపీ మ్యాప్, 999 స్వచ్ఛత ముద్రతో 50, 100, 500 గ్రాముల బిస్కెట్లు
- ప్రస్తుతానికి 100 కిలోల విక్రయం.. త్వరలో పూర్తిస్థాయిలో లభ్యత

కర్నూలు: ఏపీ ప్రజల చిరకాల స్వప్నం నిజమైంది. మిగతా 2 లో

## రూ. 200 కోట్లతో భద్రాచలం ఆలయం అభివృద్ధి పనుల ప్రారంభం


2లో

- భూమిపూజ నిర్వహించిన ఎమ్మెల్యే వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్
- ఆలయ రూపురేఖలు మార్చేలా తొలి విడత అభివృద్ధి పనులు

## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు



2లో

### గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన కేంద్రమంత్రి

ఢిల్లీ: రవాణా రంగంలో సహకార స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో 'భారత్ ట్యాక్సీ' దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించబోతోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. రాబోయే రెండు సంవత్సరాల్లో



# మూసీ రివర్‌బెడ్‌లో ఉన్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలి

## మూసీ మొదటి దశ ప్రాజెక్ట్ పైన అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్


హైదరాబాద్: మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు మొదటి దశ ప్రాజెక్టు పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. మూసీ రివర్‌బెడ్‌లో ఉన్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని సమావేశంలో ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఎంపీ వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో మూసీ మొదటి దశ ప్రాజెక్ట్ పైన అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాజెక్టులో భాగంగా అవసరమైన చోట భూ సేకరణ కోసం ఆసక్తి ఉన్న వాళ్లకు టీడీఆర్ ఇవ్వాలి లేదా పరిహారం చెల్లించాలని చెప్పారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం తీసుకుంటున్న రక్షణ శాఖ భూముల్లో ఉన్న నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వమే తరలించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే నెక్లెస్ రోడ్డులో ప్రజల సందర్శనార్థం మూసీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. మూసీ ప్రాజెక్టులో భాగంగా చేపట్టబోయే పనులను ఆ ఎక్స్‌పీరిన్స్ సెంటర్‌లో ప్రతిబింబించాలని చెప్పారు. ప్రాజెక్టుపైన ఈ సందర్భంగా ప్రజల అభిప్రాయాలను కూడా సేకరించాలని సూచించారు.


2లో

## ముగ్గురు సీఎంల రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయి?

- చంద్రబాబు, రేవంత్, డీకే శివకుమార్ భేటీపై హరీష్ స్పందన
- తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే చారిత్రక ఒప్పందం అని రేవంత్ అంటున్నారని విమర్శ
- శిష్యుడు సీఎం అయ్యాడని చంద్రబాబు గుండ్రేవులను తీసుకొస్తున్నారని ఆరోపణ

## ఏపీకి తమిళనాడు సీఎం విజయ్?.. కాకినాడ హోర్డింగ్ వెనుక అసలు కథేంటి?



2లో

అమరావతి: తమిళనాడు ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు విజయ్ ఏపీ పర్యటనకు రాబోతున్నారా? కాకినాడలోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాల కార్యక్రమానికి ఆయన హాజరుకానున్నారా? ప్రస్తుతం సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చ ఇది. విజయ్‌కు స్వాగతం పలుకుతూ

# వెలిగొండకు నేనే శంకుస్థాపన చేశా..
# పూర్తిచేసే బాధ్యత కూడా నాకే వచ్చింది

## 'సంజీవని' ఆరోగ్య కార్యక్రమం ప్రారంభం

- బ్లేడు, గంజాయి బ్యాచ్‌లు రాబందుల్లా తిరిగాయి!
- మార్కాపురం జిల్లాలో చంద్రబాబు పర్యటన
- వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తనదేనని ప్రజలకు హామీ
- గత పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడి
- ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు మేలని, యువత టెక్నాలజీపై దృష్టి పెట్టాలని పిలుపు




అమరావతి: తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశానని, ఇప్పుడు దానిని పూర్తి చేసి జాతికి అంకితం చేసే బాధ్యత కూడా తనపైనే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే గత పాలకులు కేవలం ప్రారంభోత్సవం చేసి చేతులు దులుపుకొన్నారని ఆయన విమర్శించారు. మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని మిగతా 2 లో


2లో

## బారిస్టర్ అయిన ఒవైసీ చట్టాలను సరిగా చదవాలి

- ఆ రెండు చట్టాల గురించి ఒవైసీ చదవాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- పాస్‌పోర్ట్, పౌరసత్వంపై ఒవైసీ వ్యాఖ్యలను ఖండించిన కిషన్ రెడ్డి
- ఓటరు జాబితా సవరణ నేపథ్యంలో ఇద్దరు నేతల మధ్య మాటల యుద్ధం
- ప్రజల్లో అనవసర ఆందోళన సృష్టించవద్దని ఒవైసీకి హితవు

హైదరాబాద్: పాస్‌పోర్ట్‌ను పౌరసత్వంతో ముడిపెడుతూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఒవైసీ వ్యాఖ్యలు చట్టవిరుద్ధమని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆయన విమర్శించారు.


2లో

## 85 వేల అక్కచెల్లెమ్మల జీవితాలతో చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారు

- మధ్యాహ్న భోజనం వండుతున్న వారి జీవితాలతో చంద్రబాబు ఆడుకుంటున్నారన్న జగన్
- స్మార్ట్ కిచెన్స్ పేరుతో వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారని మండిపాటు
- వారికి బకాయి పెట్టిన జీతాలను వెంటనే విడుదల చేయాలి

## ఇందిరమ్మ ఇళ్ల శ్లాబు పరిమాణంపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

- నిర్మాణ వ్యయం పెరగకుండా అదుపు చేసేందుకే ఈ నిర్ణయం
- 500 నుంచి 750 చదరపు అడుగుల మధ్యే స్లాబ్ ఉండాలని ఆదేశం
- ముందువైపు మూడు అడుగులు, మిగతా వైపులా ఒక అడుగు మించరాదని స్పష్టీకరణ
- లబ్ధిదారులు అప్పుల పాలవుతున్నారని గుర్తించిన గృహ నిర్మాణ సంస్థ




హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల శ్లాబు సైజుపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. శ్లాబు 500 నుంచి 750 అడుగులు మాత్రమే ఉండాలని జీవోలో పేర్కొంది. శ్లాబు ముందువైపు 3 అడుగులు, మిగతా వైపు ఒక అడుగు మాత్రమే ఉండాలని స్పష్టం చేసింది. ఈ మేరకు గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. శ్లాబు విస్తీర్ణం పెరగడం వల్ల లబ్ధిదారులకు ఖర్చు పెరుగుతోందని హౌసింగ్ కార్పొరేషన్ తెలిపింది. నిర్మాణ ఖర్చులు పెరగకూడదనే ఉద్దేశంతోనే విస్తీర్ణంపై పరిమితులు విధించినట్లు పేర్కొంది.

### బీసీలు ఐక్యంగా ఉండి, అడిగే స్థితి నుంచి
# ఇచ్చే స్థాయికి ఎదగాలి

- సాయికృష్ణ అదృశ్యం... వైసీపీ నేతలపై పవన్ కల్యాణ్ ఫైర్

- క్రిమినల్స్‌కు కులం అంటగట్టే సంస్కృతిని తీవ్రంగా ఖండించిన పవన్ కల్యాణ్
- యువతిపై అఘాయిత్యానికి పాల్పడిన సాయికృష్ణను వెనకేసుకురావడంపై మండిపాటు
- సంక్షేమం పేరుతో గత ప్రభుత్వం మౌలిక సదుపాయాలను నాశనం చేసిందని విమర్శ




- నిజమైన కార్యకర్తలను గుర్తించి, నాయకులుగా తీర్చిదిద్దేందుకే పార్టీ నిర్మాణ కమిటీలు

అమరావతి: జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుల రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నేరస్థులకు, మిగతా 2 లో

# ఆ విషయంలో భారత్ మౌనం వీడాలి..

- కేంద్రానికి సోనియా గాంధీ సూచన!
- గాజాపై కేంద్రం మౌనంగా ఉందన్న సోనియా
- 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో ప్రత్యేక వ్యాసం
- పాలస్తీనా అంశంలో భారత్ స్పందించాలని సూచన
- ఓటు బ్యాంకు రాజకీయాలే కాంగ్రెస్ లక్ష్యమంటూ బీజేపీ కౌంటర్
- గాజాపై భారత్ తన వైఖరి స్పష్టంగానే చెప్పిందన్న కమలం పార్టీ



ఢిల్లీ: గాజా యుద్ధం, పాలస్తీనా అంశంపై కేంద్ర ప్రభుత్వం మౌనం పాటిస్తోందంటూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ విమర్శించారు. పశ్చిమాసియాతో సంబంధాల విషయంలో భారత్ తన చారిత్రక వైఖరికి దూరమవుతోందని మిగతా 2 లో

## తిరుమల కొండపై భారీ రద్దీ...
## శ్రీవారి దర్శనానికి 18 గంటల సమయం

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వారాంతపు సెలవులు కావడంతో కొండపై భారీ రద్దీ నెలకొంది. టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని అధికారులు తెలిపారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో భక్తుల క్యూ లైన్లు గోగర్భం డ్యామ్ సమీపంలోని ఆక్టోపస్ భవనం వరకు చేరాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అల్పాహారం, తాగునీరు, పాలను అందిస్తున్నారు. రద్దీని కొంతమేర తగ్గించేందుకు మధ్యాహ్నం జారీ చేయాల్సిన టైమ్-స్లాట్ టోకెన్లను రెండు గంటల ముందే విడుదల చేశారు. తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణునివాసం వద్ద కూడా టోకెన్ల కోసం భక్తులు బారులు తీరిన దృశ్యాలు కనిపించాయి. కాగా, శుక్రవారం (జూన్ 26) నాడు 81,340 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 44,874 మంది తలనీలాలు సమర్పించారు. హుండీ ద్వారా రూ. 3.76 కోట్ల ఆదాయం లభించినట్లు టీటీడీ వెల్లడించింది. వారాంతం కావడంతో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## 85 వేల అక్కచెల్లెమ్మల జీవితాలతో
## చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారు: జగన్

అమరావతి: గవర్నమెంటు స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండుతున్న దాదాపు 85 వేల మంది అక్కచెల్లెమ్మల జీవితాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. దాదాపు 20 ఏళ్లకు పైబడి పనిచేస్తున్నవారు, వీరిలో చాలామంది ఉన్నారని... ఇప్పుడు, స్మార్ట్ కిచెన్స్ పేరుతో తన పార్టీవారి పొట్టలు నింపుతూ, అక్కచెల్లెమ్మలను మాత్రం రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా ఇప్పుడు వారికి ఇవ్వాల్సిన జీతాలు గత రెండు నెలలుగా బకాయిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.వేయి ఉండే జీతాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ. 3 వేల వరకు పెంచామని జగన్ తెలిపారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి వస్తే మరింత మేలు చేస్తామని చెప్పిన చంద్రబాబు... ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో వారిని తొలగించి వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నారని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికుల తరపున పోరాడుతామని, వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే బకాయిపెట్టిన వారి జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట మేరకు వారి జీతాలను కూడా పెంచాలని అన్నారు.

## ముగ్గురు సీఎంల రహస్య సమావేశంలో
## ఏ ఒప్పందాలు జరిగాయి?

కర్ణాటక: కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు (చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్) జరిపిన రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో సీఎంలు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురు మాత్రమే కూర్చుని ఏం చర్చించారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవలి, ఆంధ్రప్రదేశ్‌లో గుండ్రేవుల ప్రాజెక్టులు ముందుకు వెళుతుంటే, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'చారిత్రక ఒప్పందం' అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గతంలో గుండ్రేవులను బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందని... కానీ ఇప్పుడు ఏపీ సీఎం తన 'శిష్యుడు' రేవంత్ తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును తీసుకురావడం జరుగుతోందని ఆరోపించారు. ఆర్డీఎస్‌కు స్పష్టమైన నీటి కేటాయింపులు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించిన హరీష్ రావు... రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన కూడా లేదని ఎద్దేవా చేశారు. గత 60 ఏళ్లలో కాంగ్రెస్ సగటున 4 టీఎంసీలు మాత్రమే తెచ్చుకుంటే, బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున అనుమతులు తెచ్చుకున్నామని గుర్తు చేశారు."మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నాం. ఇంకా 138 టీఎంసీలు రావాలి. రేవంత్ రెడ్డి తెలంగాణను ముంచే ముంపు మేస్త్రి కావద్దు" అని వ్యాఖ్యానించారు.

## రూ. 200 కోట్లతో భద్రాచలం
## ఆలయం అభివృద్ధి పనుల ప్రారంభం

హైదరాబాద్: ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన భద్రాద్రి ఆలయ మాస్టర్ ప్లాన్ కల సాకారమయ్యే దిశగా అడుగులు పడ్డాయి. భద్రాద్రి క్షేత్ర అభివృద్ధి పనులకు నేడు శ్రీకారం చుట్టారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్ ఆలయ పరిసరాల్లో శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి ఈ మెగా ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించారు. భద్రాచలం రామాలయ రూపురేఖలను మార్చేలా మొత్తం రూ. 200.89 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ తొలి విడత అభివృద్ధి పనులను చేపట్టారు. ఆలయానికి తూర్పు, దక్షిణం, ఉత్తరం వైపు ఉన్న పాత నిర్మాణాల తొలగింపు పనులు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఆలయ పరిసరాల క్లియరెన్స్ పూర్తయిన తర్వాత... ప్రభుత్వం సిద్ధం చేసిన కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం పూర్తి శాస్త్రోక్తంగా, ఆగమ శాస్త్ర నియమాలను పాటిస్తూ అభివృద్ధి పనులు చేపడతారు. వచ్చే సంవత్సరం శ్రీరామ నవమి పండుగ నాటికి ఈ ఆలయ నిర్మాణ పనులన్నింటినీ పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ఇల్లు అప్పగించినా, నష్టపరిహారం చెల్లించాల్సిందే: సుప్రీం తీర్పు

అమరావతి: గృహ కొనుగోలుదారుల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఫ్లాట్ నిర్మాణంలో జాప్యం జరిగినప్పుడు, దానిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బిల్డర్ నుంచి నష్టపరిహారం కోరే హక్కు కొనుగోలుదారులకు ఉంటుందని స్పష్టం చేసింది. కేవలం ఫ్లాట్‌ను స్వీకరించినంత మాత్రాన, ఆలస్యానికి సంబంధించిన నష్టపరిహారం పొందే హక్కు రద్దు కాదని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఈ తీర్పు రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల హక్కులను మరింత బలోపేతం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 2016లో జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ) ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఒక కేసును పునర్విచారణకు స్వీకరించింది. "నిర్మాణ జాప్యానికి సంబంధించిన నష్టపరిహారం అనేది ఫ్లాట్ అప్పగించడానికి ముందు కాలానికి వర్తిస్తుంది. కేవలం ఫ్లాట్‌ను స్వాధీనం చేసుకున్నంత మాత్రాన, ఆ జాప్యానికి పరిహారం కోరే హక్కును కొనుగోలుదారులు కోల్పోరు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఢిల్లీకి చెందిన టి.కె.ఎ. పద్మనాభన్ అనే వ్యక్తి, అభియాన్ కోఆపరేటివ్ గ్రూప్ హౌసింగ్ సొసైటీపై 2005లో దాఖలు చేసిన కేసు విచారణ సందర్భంగా ఈ తీర్పు వెలువడింది. ఫ్లాట్ అప్పగింతలో తీవ్ర జాప్యం జరిగిందని ఆయన వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించారు. అయితే, ఒప్పందంలోని ఆర్బిట్రేషన్ క్లాజ్‌ను ప్రాతిపదికగా తీసుకుని కింది కోర్టులు ఈ కేసును మధ్యవర్తిత్వానికి పంపాయి. ఈ వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. వినియోగదారుల రక్షణ చట్టం-1986 అనేది ప్రైవేట్ ఆర్బిట్రేషన్ నిబంధనలకు అతీతంగా వినియోగదారులకు అదనపు రక్షణ కల్పిస్తుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసును ఏడాదిలోగా పరిష్కరించాలని ద్వారక జిల్లా వినియోగదారుల ఫోరమ్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.

## మూడు రోజుల సీషెల్స్ పర్యటనకు బయల్దేరిన మోదీ

అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటనకు గాను సీషెల్స్ దేశానికి బయల్దేరారు. సీషెల్స్ నేషనల్ డే 'గోల్డెన్ జూబ్లీ' వేడుకలకు మోదీ 'గెస్ట్ ఆఫ్ ఆనర్' గా హాజరవుతున్నారు. సీషెల్స్ కు బయల్దేరే ముందు ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ... "నా మిత్రుడు, సీషెల్స్ అధ్యక్షుడు డాక్టర్ పాట్రిక్ హెర్మినీ ఆహ్వానం మేరకు నేను జూన్ 27 నుంచి 29 వరకు సీషెల్స్‌లో పర్యటిస్తున్నాను" అని తెలిపారు. "సీషెల్స్ అనేది కేవలం ఒక ద్వీప దేశం మాత్రమే కాదు. భారత రక్షణ రంగానికి అదొక కీలక సముద్ర దేశం. హిందూ మహాసముద్రంలో భద్రత, శాంతిని పెంపొందించడానికి భారత్ తెచ్చిన 'విజన్ మహాసాగర్' వ్యూహంలో సీషెల్స్ ఒక ప్రధాన భాగస్వామి" అని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు హెర్మినీతో మోదీ ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. మరోవైపు, సీషెల్స్ నేషనల్ అసెంబ్లీని (పార్లమెంట్‌ను) ఉద్దేశించి ప్రసంగించబోతున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు. ఈ పర్యటన సందర్భంగా అక్కడ స్థిరపడిన భారత సంతతి ప్రజలను కూడా ప్రధాని కలవనున్నారు.

## ఏపీకి తమిళనాడు సీఎం విజయ్?..
## కాకినాడ హోర్డింగ్ వెనుక అసలు కథేంటి?

విజయ్‌కు స్వాగతం పలుకుతూ కాకినాడలో ఏర్పాటు చేసిన ఓ హోర్డింగ్ వీడియో గత రెండు రోజులుగా ఇంటర్నెట్‌లో విపరీతంగా చక్కర్లు కొడుతోంది. అయితే, ఈ పర్యటనపై అధికారికంగా ఎలాంటి ప్రకటనా వెలువడకపోవడంతో ఇందులో నిజమెంత అనే దానిపై తీవ్ర గందరగోళం నెలకొంది. గత రెండు రోజులుగా 12 సెకన్ల నిడివి ఉన్న ఓ వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్ అవుతోంది. "తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను ఆహ్వానిస్తున్నాము" అంటూ కాకినాడ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పేరుతో ఈ హోర్డింగ్ ఉంది. ఆ హోర్డింగ్ పరిసరాల్లో ఉన్న దుకాణాల పేర్లు తెలుగులో ఉండటంతో ఇది కచ్చితంగా ఏపీలోనిదేనని నెటిజన్లు నిర్ధారించుకుంటున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ తొలిసారి ఏపీకి వస్తున్నారంటూ ఆయన అభిమానులు, నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. దీంతో ఈ విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ వీడియో వైరల్ కావడంతో విజయ్ నిజంగానే కాకినాడ వస్తున్నారా? అనే చర్చ జోరుగా సాగుతోంది. అయితే, ఈ పర్యటన గురించి తమిళనాడు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి గానీ, సదరు కళాశాల యాజమాన్యం నుంచి గానీ ఇంతవరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. సాధారణంగా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి పర్యటన ఖరారైతే, కొన్ని రోజుల ముందే అధికారిక షెడ్యూల్ విడుదలవుతుంది. కానీ, విజయ్ పర్యటన విషయంలో అలాంటి సమాచారం ఏదీ లేకపోవడంతో ఇది కేవలం ప్రచారమేనా అనే అనుమానాలు బలపడుతున్నాయి. ఇది కేవలం కళాశాల ప్రచారం కోసం అనుసరిస్తున్న మార్కెటింగ్ వ్యూహంలో భాగమేమోనని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. నటుడిగా విజయ్‌కు ఏపీలో కూడా బలమైన అభిమాన గణం ఉంది. ఆయన సినిమాలు ఇక్కడ భారీ వసూళ్లను సాధిస్తుంటాయి. ఆయన సీఎం అయినప్పుడు కూడా ఏపీలోని పలు ప్రాంతాల్లో అభిమానులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన ఏపీకి వస్తున్నారనే వార్త ప్రాధాన్యత సంతరించుకుంది. మొత్తం మీద సీఎం విజయ్ ఏపీ పర్యటనపై నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడాలంటే కాకినాడ 'కైట్' కళాశాల యాజమాన్యం స్పందించాల్సి ఉంది. వారి నుంచి అధికారిక ప్రకటన వెలువడితేనే ఈ ప్రచారంలో ఉన్న వాస్తవాలు బయటకు వస్తాయి.

## వెలిగొండకు నేనే శంకుస్థాపన చేశా..పూర్తిచేసే బాధ్యత కూడా నాకే వచ్చింది

మొదటి పేజి తరువాయి

మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని కృష్ణంశెట్టి పల్లె (కె.ఎస్ పల్లె)లో శనివారం జరిగిన 'సంజీవని' కార్యక్రమ ప్రారంభోత్సవ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెలిగొండ ప్రాజెక్టు అనేది మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు జీవనాడి వంటిదని, దానిని పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి ఇంకా రూ.3,900 కోట్ల విలువైన పనులు చేయాల్సి ఉందని చంద్రబాబు వివరించారు. పునరావాసం కింద నిర్వాసితులకు ఇప్పటికే రూ.300 కోట్లు విడుదల చేశామని, త్వరలోనే మరో రూ.600 కోట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. మొదటి విడతలో 1.19 లక్షల ఎకరాలకు, ఆ తర్వాత మిగిలిన ప్రాంతానికి పరిహారం చెల్లింపులు పూర్తి చేస్తామని తెలిపారు. కొందరు గొడ్డలి పార్టీకి పరోక్షంగా పనిచేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వాటిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

### ఆగస్టు 15 నుంచి 'సంజీవని'

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రూపొందించిన 'సంజీవని' కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రారంభించారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇది ఒక సమగ్ర డిజిటల్ ఆరోగ్య వేదిక అని, దీని ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ సేవల వరకు మొత్తం ఆరోగ్య వ్యవస్థను అనుసంధానం చేస్తామని వివరించారు. ప్రెడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానాలతో ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తామని, సంజీవని కార్డు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులను భద్రపరుస్తామని తెలిపారు. ప్రజలు కూడా మంచి ఆహారం, వ్యాయామం, యోగా వంటి అలవాట్లతో ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

### బ్లేడు, గంజాయి బ్యాచ్‌లు రాబందుల్లా తిరిగాయి!

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని, వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురయ్యాయని చంద్రబాబు ఆరోపించారు. నలుగురు వ్యక్తులు స్వేచ్ఛగా మాట్లాడుకోలేని భయానక వాతావరణం ఉండేదని, బ్లేడు, గంజాయి బ్యాచ్‌లు రాబందుల్లా తిరిగాయని విమర్శించారు. నేడు ఆ పరిస్థితి మారిందని, ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే బీజేపీ, జనసేన, టీడీపీ కూటమిగా ఏర్పడ్డాయని స్పష్టం చేశారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0 వంటి పథకాలను అమలు చేస్తున్నామని, వచ్చే నెలలో 'తల్లికి వందనం' కింద తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని తెలిపారు. రైతుల కోసం మొదటి విడత నిధులు ఇప్పటికే విడుదల చేశామని గుర్తుచేశారు.

### యువత, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి

రామాయపట్నం పోర్టును త్వరలోనే పూర్తి చేసి, పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాతో పాటు రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చి, పండ్ల తోటలు, వాణిజ్య పంటలను ప్రోత్సహించేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రైతులు విచ్చలవిడిగా పురుగుమందులు వాడటం వల్ల మన ఉత్పత్తులు అంతర్జాతీయంగా తిరస్కరణకు గురవుతున్నాయని, అందుకే ప్రకృతి సేద్యం వైపు మళ్లాలని సూచించారు. యువత ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలు నేర్చుకొని భవిష్యత్తుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జనాభా తగ్గుదల వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకొని, ఎక్కువ మంది పిల్లలు ఉన్న కుటుంబాలకు ప్రోత్సాహకాలు ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డీబీవీ స్వామి, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఐక్యంగా ఉండి, అడిగే స్థితి నుంచి ఇచ్చే స్థాయికి ఎదగాలి

అమరావతి: జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుల రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నేరస్థులకు, క్రిమినల్స్‌కు కులం రంగు పులిమి రాజకీయ ప్రయోజనం పొందాలని చూసే సంస్కృతిని తీవ్రంగా ఖండించారు. సాయికృష్ణ మిస్సింగ్ కేసును ప్రస్తావిస్తూ.. 14 ఏళ్ల అమ్మాయిని మూడు రోజుల పాటు గదిలో బంధించి హింసించిన ఓ కుర్రోడి అదృశ్యంపై కేసు నడుస్తోందని, ఓ క్రిమినల్‌కు కులం అంటగట్టి కొందరు ఎలా వెనకేసుకొస్తారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నిందితుడి తల్లి బాధను నేను అర్థం చేసుకోగలను. అది వేరు. కానీ, ఒక ప్రొఫెషనల్ క్రిమినల్‌లా ప్రవర్తించిన వ్యక్తికి ఎలా మద్దతిస్తారు?" అని ఆయన ప్రశ్నించారు. కేవలం తమ కులానికి చెందినవాడనే కారణంతో ఒక నేరస్థుడికి మద్దతు పలకడం ఎంతవరకు సబబు అని నిలదీశారు. జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఈ తరహా దిగజారుడు రాజకీయాలను జనసేన సహించబోదని స్పష్టం చేశారు.

వ్యవస్థను బ్రేక్ చేస్తాను కాబట్టే నాపై కోపం

"ఒక క్రిమినల్‌కు కులం ఎలా అంటగడతారు? ఏ ప్రాతిపదికన అతడిని వెనకేసుకొస్తారు? మీ కులం అయితే సరిపోతుందా? మీ నాయకుడు ఎవరో చెబితే, మీరేంటో నేను చెబుతాను. బూతులు తిట్టేవాళ్లను, క్రిమినల్స్‌ను నాయకులుగా నమ్మితే సమాజానికి ఏం సందేశం ఇచ్చినట్టు?" అని పవన్ ప్రశ్నించారు. వైసీపీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం కులాలను వాడుకుంటోందని, తనను విమర్శించడానికి కాపు సామాజికవర్గానికి చెందిన నేతలనే ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. "నన్ను తిట్టేవాళ్లలో ఎక్కువమంది కాపులే. వాళ్ల భుజాలపై తుపాకీ పెట్టి నన్ను కాలుస్తున్నారు. లింగమనేని రమేశ్ గారికి రాజ్యసభ ఇస్తే వాళ్లే విమర్శిస్తారు. ఈ కుట్రపూరిత రాజకీయాలను బ్రేక్ చేస్తాను కాబట్టే నాపై కొందరికి అంత కోపం" అని పవన్ అన్నారు. తాను ఎప్పుడూ కులం కార్డు వాడి రాజకీయాలు చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోనని తేల్చిచెప్పారు. "దేశమే నాకు కులం. కులం అనేది ఒక సామాజిక వాస్తవం, దాన్ని గౌరవిస్తాను. కానీ అది ఇంటి గడప దాటకూడదు. గడప దాటితే మానవత్వం, దేశం మాత్రమే గుర్తుండాలి. నేను కులాల ఐక్యతను కోరుకుంటాను తప్ప, వాటిని రాజకీయ పెట్టుబడిగా మార్చను" అని ఆయన ఉద్ఘాటించారు.

### బీసీలు ఐక్యంగా ఉంటే ఇచ్చే స్థాయికి ఎదుగుతారు

అధికారానికి దూరంగా ఉన్న సామాజిక వర్గాల సాధికారతపై పవన్ కల్యాణ్ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా బీసీ సామాజిక వర్గాల గురించి మాట్లాడుతూ, వారు ఐక్యతతో వ్యవహరించాలని సూచించారు. "దాదాపు 50 శాతం జనాభా ఉన్న బీసీలు ఎవరినో పదవులు అడగాల్సిన అవసరం ఏముంది? మీలో మీకు ఐక్యత లేదు కాబట్టే ఆ పరిస్థితి. గొడవలప్పుడు ఏకమవుతారు, ఓట్ల విషయానికి వచ్చేసరికి విడిపోయి సంప్రదాయ పార్టీలకు ఓటేస్తున్నారు. మీరు ఐక్యంగా ఉంటే, మీరు పది మందికి పదవులు ఇచ్చే స్థితిలో ఉంటారు కానీ, ఇలా దేహీ దేహీ అనే స్థితిలో ఉండరు. బీసీలంతా ఏకమైతే, మీకు వైసీపీ లాంటి పార్టీ అవసరం ఉండదు, నాలాంటోడు కూడా అవసరం ఉండడు" అని పవన్ అన్నారు. నాయకుడు అనేవాడు కేవలం తన కులాన్ని కాదు, అన్ని కులాలను కలుపుకొని, అందరి నమ్మకాన్ని చూరగొన్నప్పుడే నిజమైన సాధికారత సాధ్యమవుతుందని హితవు పలికారు. కాన్షీరామ్ నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ, ఏ ఉద్యమమైనా ఒకే సామాజిక వర్గానికి పరిమితమైతే దాని ఎదుగుదలకు పరిమితులు ఏర్పడతాయని విశ్లేషించారు.

సంస్థాగత నిర్మాణమే లక్ష్యం

పార్టీ కోసం సంవత్సరాలుగా గుర్తింపు ఆశించకుండా పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలను గుర్తించి, భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దడానికే 'జనసేన పార్టీ సారథుల సమాచార సేకరణ కమిటీ'ని ఏర్పాటు చేశామని పవన్ తెలిపారు. గతంలో కొందరికి బాధ్యతలు అప్పగించినా, వారు క్షేత్రస్థాయిలోని శివ, మునీర్ హసన్ వంటి కార్యకర్తలను గుర్తించడంలో విఫలమయ్యారని అన్నారు. "పదేళ్లుగా గుర్తింపునకు నోచుకోకుండా పార్టీ కోసం పనిచేసిన సాధక్‌లకు, జనసైనికులకు ఇప్పుడు గుర్తింపు ఇచ్చే సమయం వచ్చింది. అందుకే 700 మంది సభ్యుల కమిటీలో 600 మంది సాధక్‌లకే అవకాశం కల్పించాం. మీరే క్షేత్రస్థాయిలో ఎవరు పనిచేస్తున్నారో, ఎవరు పనిచేయడం లేదో గుర్తించి సమాచారం అందించాలి. ఇది నాయకులను ఎంపిక చేసే కమిటీ కాదు, కేవలం పారదర్శకంగా సమాచారాన్ని సేకరించే కమిటీ మాత్రమే" అని పవన్ స్పష్టం చేశారు.

ఛాయిస్ ఈజ్ యువర్స్

గత వైసీపీ ప్రభుత్వంపై పవన్ విమర్శలు గుప్పించారు. కేవలం బటన్ నొక్కి డబ్బులు వేయడమే పాలన కాదని, మౌలిక సదుపాయాలను పూర్తిగా గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. "డబ్బులు వేశారు సరే, రోడ్లు ఎవరు వేయాలి? ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి ఏంటి? ఒక రోడ్డు లేకపోతే ఊరి నుంచి ప్రజలు ఎలా బయటకు వస్తారు? ఎన్ని ఉచితాలు ఇచ్చినా, మౌలిక సదుపాయాలు కల్పించకపోతే ప్రజలు ఇంకోసారి నమ్మరు అనడానికి వైఎస్ఆర్‌సీపీ ఓటమే క్లాసిక్ ఉదాహరణ" అని అన్నారు. తమ కూటమి ప్రభుత్వం సంక్షేమానికి వ్యతిరేకం కాదని, అయితే సంక్షేమంతో పాటు అభివృద్ధికి, వ్యవస్థల బలోపేతానికి పెద్దపీట వేస్తుందని హామీ ఇచ్చారు. చివరగా, వైసీపీ నేతలకు ఆయన సవాల్ విసిరారు. "మీరు మమ్మల్ని తిట్టడం మానేస్తే, మేము మా పార్టీ నిర్మాణ పనుల్లో ఉంటాం. లేదు, తిడతామంటే.. మిమ్మల్ని తిడుతూనే మేము బలపడతాం. ఏదైనా సరే, మేము బలపడటం గ్యారెంటీ. ఛాయిస్ ఈజ్ యువర్స్" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

## బారిస్టర్ అయిన ఒవైసీ చట్టాలను సరిగా చదవాలి

ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆయన విమర్శించారు. తెలంగాణలో ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో వీరిద్దరి మధ్య చెలరేగిన మాటల యుద్ధం రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది. తెలంగాణలో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియపై స్పందిస్తూ.. తుది జాబితాలో పేర్లు లేని పక్షంలో సదరు వ్యక్తుల పౌరసత్వంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సందేహాలు తలెత్తే అవకాశం ఉందని, పాస్‌పోర్ట్ ఉన్నప్పటికీ ఇబ్బందులు ఎదురవుతాయని ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. "పాస్‌పోర్ట్ అనేది పౌరసత్వానికి తిరుగులేని ఆధారమని విదేశాంగ శాఖ స్పష్టం చేయనప్పటికీ, అది భారత పౌరులకు మాత్రమే అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం జారీ చేసే అత్యంత కీలకమైన పత్రం" అని ఆయన పేర్కొన్నారు. బారిస్టర్ కోర్సు చదివిన ఒవైసీ, పౌరసత్వ చట్టం-1955, పాస్‌పోర్ట్ చట్టం-1967లను మరోసారి అధ్యయనం చేసి మాట్లాడాలని కిషన్ రెడ్డి సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అనవసర ఆందోళనలను సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. ఈ తాజా వివాదం తెలంగాణ రాజకీయాల్లో పత్రాల పరిశీలన, ఓటరు జాబితా సవరణ, పౌరసత్వం వంటి సున్నితమైన అంశాలపై చర్చను మరోసారి తెరపైకి తెచ్చింది.

## రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

రాబోయే రెండు సంవత్సరాల్లో దేశంలోని 500కు పైగా నగరాలు, పట్టణాల్లో ఈ సహకార మొబిలిటీ ప్లాట్‌ఫామ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నేడు గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ కీలక ప్రకటన చేశారు. గుజరాత్‌లోని అన్ని ప్రధాన నగరాల్లో టూ-వీలర్లు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్లు అనే మూడు విభాగాల్లోనూ భారత్ ట్యాక్సీ సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయని అమిత్ షా తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా సేవలు అందిస్తున్న ఈ ప్లాట్‌ఫామ్, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టిందని వివరించారు. ఈ సంస్థ జాతీయ విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. విస్తరణ ప్రణాళికల గురించి వివరిస్తూ.. రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా భారత్ ట్యాక్సీ వేగంగా కార్యకలాపాలు ప్రారంభిస్తుందని ఆయన అన్నారు. "ఈ వేదిక నుంచి నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. రాబోయే ఏడాదిన్నర నుంచి రెండేళ్లలోపు, మేము 500కు పైగా నగరాలకు చేరుకుంటాం. దేశంలో సేవలు అందని ప్రదేశమంటూ ఉండదు" అని అమిత్ షా నొక్కి చెప్పారు. జులై 31వ తేదీలోగా నాగ్‌పూర్, పుణే, ముంబై, లక్నో, చండీగఢ్, జైపూర్, కోల్‌కతా వంటి ఏడు కీలక నగరాల్లో సేవలు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. భారత్ ట్యాక్సీ ప్రత్యేకత సహకార నమూనా అని అమిత్ షా తెలిపారు. ఇందులో డ్రైవర్లు కేవలం కాంట్రాక్టర్లుగా కాకుండా సంస్థలో వాటాదారులుగా, సభ్యులుగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే సుమారు ఏడు లక్షల మంది 'సారథులు' (డ్రైవర్-సభ్యులు) భారత్ ట్యాక్సీ కుటుంబంలో భాగమయ్యారు. ఈ రోజు మీరు కూడా ఈ కుటుంబంలో చేరడం చాలా సంతోషంగా ఉంది" అని గుజరాత్‌లో కొత్తగా చేరిన సభ్యులను ఉద్దేశించి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే మంత్రాన్ని సాకారం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని అమిత్ షా పేర్కొన్నారు. మొబిలిటీ, రవాణా రంగాల్లో సహకార ఉద్యమాన్ని విస్తరించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. భారత్ ట్యాక్సీలో చేరడం ద్వారా డ్రైవర్లు తమ శ్రేయస్సు, గౌరవం, భద్రతకు మార్గం సుగమం చేసుకున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో భారత రవాణా రంగంలో భారత్ ట్యాక్సీ ఒక ప్రధాన సహకార సంస్థగా ఎదుగుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్.. రూబియో కీలక ప్రకటన

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది ఆరంభంలో భారత్‌లో పర్యటించే అవకాశం ఉందని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ-ట్రంప్‌ల మధ్య అద్భుతమైన అనుబంధం ఉందని గుర్తుచేశారు. ఇరు దేశాల సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయని చెప్పారు. ఈ ఏడాది చివర్లో తాను భారత్‌కు వచ్చి ట్రంప్ పర్యటన ఏర్పాట్లను ఖరారు చేసే అవకాశం ఉందని రూబియో వెల్లడిడించారు. వాషింగ్టన్‌లో ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్ అమెరికాకు అత్యంత సన్నిహిత భాగస్వామి, మిత్రదేశమని పేర్కొన్నారు. ట్రంప్ తన తొలి హయాంలో 2020 ఫిబ్రవరిలో భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా మోదీ, ట్రంప్ సమావేశమయ్యారని రూబియో గుర్తు చేశారు. ఇద్దరు నేతల మధ్య ఉన్న వ్యక్తిగత అనుబంధం దౌత్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తోందని చెప్పారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కూడా తుది దశకు చేరుకుందని వెల్లడించారు. చర్చలు సానుకూలంగా సాగుతున్నాయన్నారు. ఒప్పందం పూర్తి కావడానికి ఇంకొన్ని అడుగుల దూరంలోనే ఉన్నామని తెలిపారు. క్వాడ్ దేశాల తదుపరి సమావేశం కోసం కూడా ఎదురుచూస్తున్నట్లు రూబియో తెలిపారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ శక్తిగా ఎదిగిందని ప్రశంసించారు. ఇంధన రంగంలోనూ ఇరు దేశాల మధ్య సహకారం మరింత పెరుగుతోందన్నారు. భారీ క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేసే సామర్థ్యం ఉన్న కీలక దేశాల్లో భారత్ ఒకటని పేర్కొన్నారు.

## ఆ విషయంలో భారత్ మౌనం వీడాలి..
## కేంద్రానికి సోనియా గాంధీ సూచన!

ఢిల్లీ: గాజా యుద్ధం, పాలస్తీనా అంశంపై కేంద్ర ప్రభుత్వం మౌనం పాటిస్తోందంటూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ విమర్శించారు. పశ్చిమాసియాతో సంబంధాల విషయంలో భారత్ తన చారిత్రక వైఖరికి దూరమవుతోందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో ప్రత్యేక వ్యాసం రాశారు. అయితే విదేశాంగ విధానంపై కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందంటూ బీజేపీ కౌంటర్ ఇచ్చింది. గాజాలో పౌరుల మరణాలపై భారత్ బలంగా స్పందించడం లేదని సోనియా విమర్శించారు. పాలస్తీనా హక్కులకు మద్దతుగా భారత్ గతంలో అవలంబించిన విధానానికి ఇప్పుడు దూరమవుతోందని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి స్వతంత్ర దర్యాప్తు కమిషన్ నివేదికను ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. గాజాలో వేలాది మంది చిన్నారులు మరణించారని, మరెందరో గాయపడ్డారని తెలిపారు. అంతర్జాతీయ సమాజం ఇప్పటికీ ఈ ఘర్షణను నిలిపివేయడంలో విఫలమైందని వ్యాఖ్యానించారు. భారత్ ఈ అంశంలో 'ఒంటరి మౌన స్వరం'గా మారిందని సోనియా అన్నారు. ఇది నైతికంగానే కాకుండా జాతీయ ప్రయోజనాల కోణంలోనూ సమర్థించలేని వైఖరని పేర్కొన్నారు. పాలస్తీనాతో భారత్‌కున్న చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా స్పందించాలని కోరారు. సోనియా వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. విదేశాంగ విధానం కంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తోందని పార్టీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. గాజా అంశంపై భారత్ తన వైఖరిని ఇప్పటికే పలుమార్లు వెల్లడించిందన్నారు. కాల్పుల విరమణ తీర్మానాలపై ఐరాసలో ఓటు వేసిందని పేర్కొన్నారు. పాలస్తీనాకు మానవతా సాయం కూడా అందించిందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పాలస్తీనా అత్యున్నత పౌర పురస్కారం కూడా లభించిందని గుర్తుచేశారు. ఇజ్రాయెల్‌తో సంబంధాలను కాంగ్రెస్ గతంలో నిర్లక్ష్యం చేసిందని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు విదేశాంగ విధానాన్ని కూడా ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉపయోగిస్తోందని విమర్శించారు.

## మార్కెట్లోకి 'మేడిన్ ఆంధ్ర' బంగారం..
## కర్నూలులో అమ్మకాలు ప్రారంభం



కర్నూలు: ఏపీ ప్రజల చిరకాల స్వప్నం నిజమైంది. రాష్ట్రంలోనే వెలికితీసిన 'మేడిన్ ఆంధ్ర' బంగారం ఇప్పుడు మార్కెట్లో అందుబాటులోకి వచ్చింది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి గనుల నుంచి జియో మైసూర్ సంస్థ ఉత్పత్తి చేసిన బంగారు బిస్కెట్లను అమ్మకానికి ఉంచారు. ఈ చారిత్రక ఘట్టంతో కర్నూలు జిల్లా పేరు దేశవ్యాప్తంగా మరోసారి మార్మోగుతోంది. ప్రస్తుతం 50 గ్రాములు, 100 గ్రాములు, 500 గ్రాముల బిస్కెట్ల రూపంలో ఈ బంగారాన్ని విక్రయిస్తున్నారు. ఈ బిస్కెట్లపై ఏపీ మ్యాప్‌తో పాటుగా 'జొన్నగిరి గోల్డ్‌మైన్స్' అనే పేరును ముద్రించారు. బంగారం స్వచ్ఛతను తెలియజేసేలా '999' నంబర్‌ను కూడా వేశారు. ఇది 24 క్యారెట్ల అత్యంత స్వచ్ఛమైన బంగారమని వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం 500 గ్రాముల బిస్కెట్ విలువ సుమారు రూ.75 లక్షలకు పైనే ఉంటుందని అంచనా. ప్రస్తుతం కర్నూలులోని షరాఫ్ బజార్లో కొందరు వ్యాపారుల వద్ద ఈ బంగారు బిస్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 24న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జియో మైసూర్-జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు లాంఛనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలోనే జొన్నగిరి గనుల్లో ఉత్పత్తి అయిన తొలి బంగారాన్ని కర్నూలుకు చెందిన ప్రముఖ బంగారం వ్యాపారులు కామిశెట్టి జగదీశ్, చక్రవర్తి, శ్రీహరిమూర్తి తదితరులు కొనుగోలు చేశారు. సీఎం చేతుల మీదుగా స్వయంగా 'మేడిన్ ఆంధ్ర' బంగారం అందుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. వీరిలో ఓ వ్యాపారి ఇప్పటికే ఒక గోల్డ్ బిస్కెట్‌ను వినియోగదారుడికి విక్రయించినట్లు తెలిపారు. ప్రస్తుతం జొన్నగిరి గనుల నుంచి తొలి విడతగా 100 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేసి విక్రయించినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మేడిన్ ఆంధ్ర బంగారం కొనుగోలుకు చాలామంది ఆసక్తి చూపుతున్నప్పటికీ, ప్రస్తుతానికి ఇది పరిమితంగానే మార్కెట్లో ఉంది. త్వరలోనే పూర్తిస్థాయిలో వినియోగదారులందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని ఉత్పత్తి సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. జొన్నగిరిలో బంగారం ఉత్పత్తి ప్రారంభం కావడం వల్ల విదేశాల నుంచి దిగుమతులు తగ్గుతాయని, తద్వారా మన విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే, ఈ బంగారానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి పన్ను రాయితీలు ప్రస్తుతానికి లేవని స్పష్టమైంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారానికి వర్తించే అన్ని పన్నులు, జీఎస్టీతో కలిపి ఈ బిస్కెట్లను విక్రయిస్తున్నారు. ఇక, కర్నూలులో ఒక జ్యువెలరీ క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా ముందుకు వస్తోంది. ఇది కార్యరూపం దాల్చితే, వేలాది మంది స్థానిక స్వర్ణకారులకు, ఇతర కార్మికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మొత్తం మీద జొన్నగిరి బంగారం ఉత్పత్తితో రాయలసీమ ప్రాంతంలో కొత్త పారిశ్రామిక శకం ప్రారంభమైందని చెప్పవచ్చు.

## జూలై 2న ఉప్పల్ బగాయ త్‌లో భూ పోరాటాన్ని జయప్రదం చేయండి గావినోళ్ల శ్రీనివాస్, ఎదురుగట్ల సంపత్ గౌడ్



నారాయణపేట జూన్ 27:(లోకల్ గైడ్ ) టి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో జూలై 2న హైదరాబాద్ ఉప్పల్ బగాయత్‌లో నిర్వహించ నున్న భూ పోరాట కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని భూ పోరాట ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నారాయణ పేట నియోజకవర్గం నుంచి తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, కళాకారులు, జర్నలిస్టులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ సందర్భంగా నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జ్ గావినోళ్ల శ్రీనివాస్, భూ పోరాట ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల ఆశయాలు నెరవేరే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు హైదరాబాద్ ఉప్పల్ బగాయత్‌లో 250 చదరపు గజాల స్థలాన్ని ప్రభుత్వం తక్షణమే కేటాయించాలని కోరారు. జూలై 2న ఉప్పల్ బగాయత్‌లో జరిగే భూ పోరాట కార్యక్రమానికి నారాయణపేట జిల్లా ప్రజలు, తెలంగాణ ఉద్యమకారులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు, తెలంగాణలో నిర్లక్ష్యానికి గురైన కళాకారులు, ఉద్యమాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన జర్నలిస్టులు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలకు హైదరాబాద్ నడిబొడ్డున ఉప్పల్ బగాయత్‌లో 250 చదరపు గజాల స్థలాన్ని తక్షణమే ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తూ కమిటీ పేరుతో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోం దని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను కమిటీలో చేర్చడం సరైంది కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో జేపీ శ్యామ్ ప్రసాద్, శ్యామ్, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి కోశాధికారి వేముగంటి సురేష్, దామర్‌గిద్ద మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, పల్లెబండ నర్సిములు, భీంశాప్ప, మహేష్, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీని వేగంగా చేపట్టాలి కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట జూన్ 27:(లోకల్ గైడ్ )జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీని వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. శనివారం ఆమె ఉట్కూర్ మండల కేంద్రంలో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్థానిక కార్గిల్ చౌరస్తా, గ్రామ పంచాయతీ కార్యాలయాల సమీపంలో గల నివాసాలకు వెళ్ళి ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్) కార్యక్రమంలో బోగస్ ఓట్ల ను మాత్రమే తొలగించడం జరుగుతుందని, అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించే ప్రసక్తే లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంటింటికి వచ్చే బీఎల్ వో లకు ఓటర్లు సహకరించి, ఎన్యూమరేషన్ పత్రాలను తప్పక పూరించి ఇవ్వాలని ఆమె సూచించారు. ఎన్యూమరేషన్ పత్రాలను ఓటర్లు త్వరగా నింపేటట్లు బీ ఎల్ వో లు, బీ ఎల్ ఏ లు చొరవ తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్ కుమార్, ఎంఈ వో మాధవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిగొండ గ్రంథాలయానికి మహర్దశ



లోకల్ గైడ్. ముదిగొండ.-గ్రంథాలయ స్థలాన్ని సందర్శించిన చైర్మన్ ఖాదర్ బాబా ఖమ్మం ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలో గ్రంధాలయానికి మహర్దశ పట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు సహకారంతో పాత గ్రంధాలయ స్థానంలో నూతన గ్రంథాలయం నిర్మాణానికి నిధులు మంజూరైయినాయి. ప్రభుత్వం నుంచి రెండు కుంటల స్థలం గ్రంథాలయానికి అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నూతన గ్రంథాలయం రూపొందించుకుంటుంది. ఖమ్మం జిల్లాలో పలు గ్రంథాలయాల ను సందర్శించి గ్రంథాలయాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాలు అభివృద్ధి జరగనున్నది. ఈ సందర్భంగా ముదిగొండ గ్రంధాలయానికి కేటాయించిన స్థలాన్ని నిన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జే భాస్కరరావు సుమలత శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతే లక్ష్యం - ఆర్టీఐ చట్టం అమలుకు కలెక్టర్‌కు వినతి!



వికారాబాద్ లోకల్ గైడ్ :ప్రజా వాయిస్/మోమిన్ పేట్ శనివారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్, గౌరవ అధ్యక్షులు డా. చంటి ముదిరాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సూర స్రవంతి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం--2005 (ఆర్టీఐ)ను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.ప్రజలకు అవసరమైన సమాచారాన్ని చట్టబద్ధంగా, సకాలంలో అందించడంతో పాటు ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారి సానుకూలంగా స్పందించి, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు సత్వర సేవలు అందేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఐ వికారాబాద్ జిల్లా కార్యవర్గ గౌరవ సభ్యులు మహమ్మద్ గౌస్, గుజ్జరి మహేందర్, దుర్గం చెరువు గోపాల్, పాత్లోత్ పెంట్యా, కొండనోళ్ల నరేష్, మోతే అశోక్, మర్పల్లి ప్రభాకర్, బీజే గోరెప్ప, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.పారదర్శక పాలన -- ప్రజల హక్కుల పరిరక్షణ -- సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలే మా లక్ష్యం అని కమిటీ ప్రతినిధులు తెలిపారు.

## ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వం బలమైన ప్రజా ఉద్యమాలతో ఓడిద్దాం

కే రమ, కేజీ రాంచందర్, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సభ్యులు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 27: ఆదర్శ కమ్యూనిస్టు కార్మిక వర్గ పోరాట యోధుడు కామ్రేడ్ డీవీ కృష్ణ 4వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాదు రేడియో స్టేషన్ ఎదురుగా గల డీవీకే నగర్ వద్ద కామ్రేడ్ డివి కృష్ణ స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యురాలు కామ్రేడ్ రమ ఆవిష్కరించగా, పార్టీ శ్రేణులు డీవీకే స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం పార్టీ అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షతన న్యూ అంబేద్కర్ భవన్ లో జరిగిన స్మారకోపాన్యాసాల కార్యక్రమంలో "ఆర్థిక సంక్షోభం - ప్రజలకు సవాళ్లు", -- "దేశంలో పెరుగుతున్న ఫాసింజం", "డీవీకే సిద్ధాంత రాజకీయ కృషి" అంశాలపై వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ నాయకులు కేజీ రామచందర్, కే.రమ మాట్లాడుతూ దేశంలో, ప్రపంచంలో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం తలెత్తుతున్నదన్నారు. సామ్రాజ్యవాదులు యుద్ధాలను ప్రజల నెత్తిమీద రుద్ది, భారాలను విధ్వంసాలను మిగిల్చుతున్నారన్నారు. బడా కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం ప్రపంచం, దేశం దాసోహం అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు.



దేశంలో మోడీ12 ఏళ్ల పాలన రాజ్యాంగ మౌలిక వ్యవస్థలన్నింటిని లోబర్చుకుందన్నారు. మత ప్రాతిపదికన ఫాసిజానికి రోడ్డు నిర్మించిందన్నారు. ముస్లింలను ఇతర మతాలనే కాకుండా కమ్యూనిస్టులను, విప్లవకారులను చివరికి ప్రతిపక్షాలను నిర్మూలించాలనే వైఖరిని మోడీ ప్రభుత్వం చేపట్టిందని ఆరోపించారు. మరోవైపు ప్రజల హక్కులన్నింటినీ హరిస్తున్నదన్నారు. కార్మిక, రైతాంగ, యువజన, మహిళలు, దళితులు అన్ని వర్గాల ప్రజల జీవితాలను దుర్భరం చేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆర్ఎస్ఎస్ బీజేపీ మోడీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ అనివార్యంగా వీధుల్లోకి రావలసిన పరిస్థితులు వచ్చాయన్నారు. బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణమే ఈ ఫాసిస్టు ప్రభుత్వానికి విరుగుడు అవుతుందన్నారు. ప్రజలను ఆ వైపుగా మరింత చైతన్యం చేసినప్పుడే కామ్రేడ్ డివి కృష్ణకు నిజమైన నివాళి అవుతుందన్నారు. కార్యక్రమంలో అరుణోదయ కళాకారులు పాటలతో చైతన్యం చేశారు. పార్టీ సెక్రటేరియట్ సభ్యులు బి. ప్రభాకర్ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, పి.రామకృష్ణ, కామ్రేడ్ డివి కృష్ణ సోదరులు చంద్రశేఖర్ రెడ్డి లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెంకన్న, రాజేశ్వర్, దేవరాం, గంగాధర్, ముత్తన్న, రవీందర్, సుధాకర్, మల్లేష్, కిషన్, రమేష్, మురళి, రాజేశ్వర్, సత్యక్క, వివిధ ప్రజా సంఘాల నాయకులు గోదావరి, సంధ్యారాణి, గణేష్, అనిల్, సురేష్, నవీన్, సాయిబాబా, నారాయణ, కిరణ్, సాయరెడ్డి, బీక్ సింగ్, అమూల్య, పద్మ, అషూర్, నసీర్, లింగం, వినోద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ రికార్డులు తారుమారు చేసిన రికార్డు అసిస్టెంట్ ను సస్పెండ్ చేసిన కలెక్టర్

శాఖాపరమైన విచారణకు ఆదేశాలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 27 : నిజామాబాద్ నార్త్ తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జె.రాహుల్‌పై సస్పెన్షన్ వేటు వేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ రికార్డుల (పహాణీల)లో అక్రమ మార్పులు చేయడం, రికార్డుల తారుమారు, విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా పాలనాధికారి కఠిన చర్యలకు ఉపక్రమించారు. సదరు ఉద్యోగిని సస్పెండ్ చేయడంతో పాటు, శాఖాపరమైన విచారణకు ఆదేశించారు.నిజామాబాద్ నార్త్ మండలం పరిధిలోని కంటేశ్వర్ ప్రాంతంలో సర్వే నంబర్లు 291/ఏ, 291ఏఏ, 292లకు సంబంధించిన రెవెన్యూ రికార్డుల్లో టాంపరింగ్ జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందిస్తూ, ప్రాథమిక విచారణ జరిపించారు. రెవెన్యూ రికార్డుల టాంపరింగ్ వాస్తవమేనని విచారణలో వెల్లడైంది. దీంతో విచారణ నివేదిక ఆధారంగా, రెవెన్యూ రికార్డుల (పహాణీల)లో అక్రమ మార్పులు చేయడం, రికార్డుల తారుమారు, విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రికార్డు అసిస్టెంట్ జే.రాహుల్ ను సస్పెండ్ చేయడంతో పాటు శాఖాపరంగా సమగ్ర విచారణ చేపట్టాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. శాఖాపరమైన విచారణ అనంతరం సమగ్ర నివేదికను అనుసరిస్తూ తదుపరి చర్యలు ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. రెవెన్యూ రికార్డులను తారుమారు చేయడం, విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఏసీబీ ట్రాప్ లో ముదిగొండ మండలం బానాపురం గ్రామం పంచాయతీ సెక్రెటరీ




ముదిగొండ:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం బాణాపురం గ్రామపంచాయతీకి సంబంధించిన కర్ని వీరబాబు ఇంటికి పర్మిషన్ ఇవ్వడానికి 50 వేలు లంచం డిమాండ్ చేసిన పంచాయతీ సెక్రెటరీ సురేష్.చివరకు25 వేలు ఒప్పందం కుదిరింది. లంచం ఇచ్చేందుకు ఇష్టపడని వీరబాబు ఏసీబీ అధికారులను సంప్రదించగా ఈరోజు 25 వేల రూపాయల లంచమును సెక్రెటరీ సురేష్ తీసుకొనుచుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారు.సురేష్ ను అదుపులో తీసుకున్నట్లు సమాచారం..

# పేదల ఇళ్ళు కూల్చివేతపై వామపక్షాల కన్నెర్ర

### హనుమకొండలో వేలాది మందితో భారీ నిరసన ప్రదర్శన

### ఉద్రిక్తతల మధ్య ఎమ్మెల్యే కూనంనేని సహా వామపక్ష నేతల అరెస్టు

### విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో పేదల ఇళ్ల పోరాటం కొనసాగిస్తాం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్27(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ : పేదల ఇళ్ళ కూల్చివేతపై వామపక్షాలు కన్నెర్ర చేశాయి. హనుమకొండ, వరంగల్ జిల్లాలలో పేదల గుడిసెలను ప్రభుత్వం కక్ష గట్టి ఇళ్ళ కూల్చివేతకు పాల్పడటంపై శనివారం హనుమకొండ జిల్లా కేంద్రంలో భారీ ఆందోళన నిర్వహించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల వామపక్షాల ఆధ్వర్యంలో వేలాదిమందితో నిరసన ప్రదర్శన నిర్వహించారు.



స్థానిక ఏకశిలా పార్కు వద్ద ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించిన అనంతరం హనుమకొండ కలెక్టరేట్ వరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తదితర రాష్ట్ర, జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శన ఏకశిలా పార్కు నుండి కాళోజీ సెంటర్ మీదుగా సుబేదారి అమరవీరుల స్థూపం వరకు చేరుకున్నది. అనంతరం అమర వీరుల స్థూపం జంక్షన్ లో వామపక్షాల నాయకులు, కార్యకర్తలు,వేలాదిగా తరలి వచ్చిన పేదలు బైఠాయించారు. తమకు ఇళ్ళ స్థలాల పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వామపక్ష కార్యకర్తలు, పేదల నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తింది. ఈ క్రమంలో అక్కడికి పెద్ద ఎత్తున చేరుకున్న పోలీసులు రోడ్డుపై బైఠాయించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సహా వామపక్ష రాష్ట్ర, జిల్లా నాయకులను బలవంతంగా అరెస్టు చేశారు. కూనంనేని సాంబశివరావు, ఇతర నాయకుల అరెస్టులను వామపక్ష పార్టీల కార్యకర్తలు పెద్ద ఎత్తున అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులకు, వామపక్ష పార్టీల కార్యకర్తలకు తీవ్ర తోపులాట జరిగింది. అరెస్టులను నిరసిస్తూ పోలీసుల వాహనాలను అడ్డుకోవడంతో పాటు అరెస్టులకు నిరసనగా ప్రధాన రహదారిపై కార్యకర్తలు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు పేదలను ఉద్దేశించి మాట్లాడుతూ పేదల ఇళ్ళ స్థలాల సాధన పోరాటం పోరాటాల గడ్డ అయిన వరంగల్ నుండే ప్రారంభిస్తున్నామని, ఇది రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ప్రభుత్వం దిగి వచ్చే వరకూ కొనసాగుతుందని అన్నారు. కమ్యూనిస్టులు నిరంతర పేదల పక్షానే నిలబడుతారని, విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో పేదల ఇళ్ళ స్థలాల సాధన పోరాట కొనసాగిస్తామని హెచ్చరించారు. అధికారులు, ప్రభుత్వం పేదల పై కక్ష కట్టడం మానుకోవాలని, పెద్ద పెద్ద భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులపై దృష్టి సారించాలని సూచించారు. హనుమకొండలోని గుండ్ల సింగారంలో, గోపాల్ పూర్ లో ప్రభుత్వ భూమి దేనికి ఉపయోగ పడుతుందని పేదల ఇళ్ళు కూల్చి వేశారని ప్రశ్నించారు. కూల్చివేతలను అధికారులపై నెట్టి వేయడం సరికాదని, అధికారులు కూల్చి వేస్తుంటే ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పేదలకు న్యాయం జరిగే వరకు ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకమై అండగా ఉంటాయని, ప్రభుత్వం తక్షణమే గుడిసె వాసులందరికీ ఇళ్ళ పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్నీ వామపక్షాలు కలిసి ఒకే జెండాగా ముందుకు సాగి ఇళ్ళ పట్టాలు సాధించే వరకు విశ్రమించేది లేదని అన్నారు. జూలై 1న హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టరేట్ ల ముందు పికెటింగ్ నిర్వహించి, జూలై 6న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద రాష్ట్ర స్థాయిలో భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తామని చెప్పారు. ధర్నా అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు సమర్పిస్తామని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ గుడిసెలు కూల్చివేసిన ప్రాంతంలోనే తిరిగి ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు నివాస స్థలాలు లేక, కిరాయిలు కట్టలేక ప్రభుత్వ భూములలో 50 గజాల స్థలంలో గుడిసెలు వేసుకుంటే కూల్చి వేయడం సరికాదని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీనే అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. మొన్న ఖమ్మంలో, నేడు వరంగల్ లో గుడిసెలు కూల్చివేసిన ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకుంటే ఈ ప్రభుత్వాన్నే పేదలు కూల్చి వేస్తారని హెచ్చరించారు. పేదల కోసం తాము ఎంతకైనా తెగించి పోరాడుతామని, తీవ్రమైన పోరాటాలకు కూడా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సీపీఐ ఎంఎల్ (మాస్ లైన్) మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తదితరులు మాట్లాడగా సిపిఐ హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు కర్రె బిక్షపతి, షేక్ బాష్ మియా, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేశ్, ఆదరి శ్రీనివాస్, తోట బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు దండు లక్ష్మణ్, మద్దెల ఎల్లేష్, సిపిఎం హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు జి. ప్రభాకర్ రెడ్డి, సిహెచ్ రంగయ్య, నాయకులు ఎం. చుక్కయ్య, బొట్ల చక్రపాణి, సింగారపు బాబు, వీరన్న, ఎం సీపీఐ(యూ) జిల్లా కార్యదర్శులు ఎన్ రెడ్డి హంసారెడ్డి, పెద్దారపు రమేష్, మాలోతు సాగర్, గడ్డం నాగార్జున, న్యూడెమక్రసి జిల్లా కార్యదర్శి నున్నా అప్పారావు. కొత్తపల్లి రవి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చినుకుల సాక్షిగా.. ప్రగతి అడుగులు!

- వర్షపు జల్లుల మధ్యే కూసుమంచి మండలంలో రూ. 16.13 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి

- వానాకాలం రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారంగా వంతెనలు.. బీటీ రోడ్లు



కూసుమంచి :లోకల్ గైడ్ :కూసుమంచి : ఆకాశం నుంచి వర్షపు చినుకులు నేలను తాకుతున్నా.. వాతావరణం అనుకూలించకపోయినా లెక్కచేయకుండా, గ్రామీణ రవాణా కష్టాలను తీర్చడమే ధ్యేయంగా ప్రగతి బాట సాగింది. పాలేరు నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో శనివారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఒకవైపు చిరుజల్లులు కురుస్తున్నా... వర్షపు చినుకుల సాక్షిగానే దుబ్బతండా, లాల్ సింగ్ తండా, జీళ్ళచెరువు గ్రామాల్లో రూ. 16.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్లు, వంతెనల నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. వర్షాకాలంలో తండాలు, పల్లె ప్రజలు బురద రోడ్లు, ఉధృతంగా ప్రవహించే వాగుల వల్ల బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోకుండా ఉండేందుకే ఈ పనులను త్వరితగతిన మంజూరు చేయించామని పేర్కొన్నారు. వానలు పడుతున్నా ప్రజల కోసం ప్రగతి పనులు ఆపబోమని, అధికారులు కూడా అంతే వేగంతో నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.



**- రూ. 16.13 కోట్లతో శంకుస్థాపనలు..**

మంత్రి పొంగులేటి తన పర్యటనలో భాగంగా దుబ్బతండా గ్రామంలో జడ్పీ రోడ్డు గైగోల్లపల్లి నుంచి దుబ్బతండా వరకు రూ. 2.10 కోట్ల అంచనా వ్యయంతో, అలాగే జడ్పీ రోడ్డు నుండి కొత్తూరు - ఎర్రగడ్డ తండా మీదుగా దుబ్బతండా వరకు రూ. 4.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లాల్ సింగ్ తండా నుంచి నేరేడువాయి వరకు రూ. 2.03 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, జీళ్ళచెరువు గ్రామంలో జీళ్ళచెరువు మీదుగా కొండాపురం నుంచి మోటాపురం వెళ్ళే ప్రధాన రహదారిపై రూ. 7.50 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన రెండు వంతెనల (బ్రిడ్జిల) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ పర్యటనలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల జిల్లా, నియోజక, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదిగొండ గ్రంథాలయానికి మహర్దశ

## -గ్రంథాలయ స్థలాన్ని సందర్శించిన చైర్మన్ ఖాదర్ బాబా

ఖమ్మం: ముదిగొండ:లోకల్ గైడ్,: ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలో గ్రంథాలయానికి మహర్దశ పట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు సహకారంతో పాత గ్రంథాలయ స్థానంలో నూతన గ్రంథాలయం నిర్మాణానికి నిధులు మంజూరైయినాయి. ప్రభుత్వం నుంచి రెండు కుంటల స్థలం గ్రంథాలయానికి అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నూతన గ్రంథాలయం రూపొందించుకుంటుంది. ఖమ్మం జిల్లాలో పలు గ్రంథాలయాల ను సందర్శించి గ్రంథాలయాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాలు అభివృద్ధి జరగనున్నది. ఈ సందర్భంగా ముదిగొండ గ్రంథాలయానికి కేటాయించిన స్థలాన్ని నిన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జే భాస్కరరావు సుమలత శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ

## ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా యంత్రాంగం



చింతకాని, జగన్నాధపురం:లోకల్ గైడ్ :ఈ నెల 30వ తేదీన మత్కేపల్లి ఎక్స్ రోడ్, జగన్నాధపురంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, బహిరంగ సభ,రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించింది. ఈ సందర్భంగా సభా ప్రాంగణం, రైతు అగ్రి షో స్టాల్స్, రైతు ఆశీర్వాద స్టాల్స్, పార్కింగ్ ప్రాంతాలు, వాహనాల రాకపోకల మార్గాలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ (సీపీ), ఇతర ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సభా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, సభను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, సీపీ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 3 లక్షల అందజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్


Ref:- Original Estimation Certificate issued by NIMS Hospital, Hyderabad

I am enclosing herewith the application of Aaduri.Visrantha W/o Krishna R/o Kalakodima, Thallada Mandal, Khammam District seeking the Chief Minister's Relief Fund for treatment (LOC).The details are as follows.

| Name & Address | Disease | Hospital | Amount |
|---|---|---|---|
| Aaduri.Visrantha W/o Krishna R/o kalakodima,, Thallada Mandal, Khammam District Aadhar CardNo: 878455313277 Phone: 8088777777 | Bilateral osteoarthritis of knees | Nizam's Institute of Medical Sciences | Rs.3,00,000/- |

Hence, I request the kind authority of Hon'ble Chief Minister to be kind enough to Sanction the L.O.C at the earliest and oblige.

With regards,

Yours sincerely,

(Dr MATTA. RAGAMAYEE)



సత్తుపల్లి ::లోకల్ గైడ్ :సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండలం కలకోడిమ గ్రామానికి చెందిన ఆదూరి విశ్రాంత గారి వైద్య చికిత్స నిమిత్తం (లెటర్ అఫ్ క్రెడిట్ ) మంజూరు పత్రాన్ని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మోకాళ్లకు సంబంధించిన తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఆదూరి విశ్రాంత గారికి హైదరాబాద్‌లోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్ ) లో చికిత్స పొందేందుకు రూ. 3,00,000/- విలువైన మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం తన బాధ్యత అని తెలిపారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తూ, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం చేరేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు.

## సర్ లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి...

# ఓటును రక్షించుకోవాలి

కౌన్సిలర్ రఘుపాల్



నారాయణపేట జూన్ 27లోకల్ గైడ్ :: కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటరు ప్రక్షాళనలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటును రక్షించుకోవాలనీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నారాయణపేట మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్ ఎస్.రఘుపాల్ అన్నారు. శనివారం వార్డులో ఎన్యూమరేషన్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును రక్షించుకోవాలనీ సూచించారు. ఓటరు ప్రక్షాళన కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత ఉమ,మసి పవన్ నాగరాజు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం:సీఐ శివశంకర్




నారాయణపేట జూన్ 27:లోకల్ గైడ్ : ఉద్యోగులకు బదిలీలు సాధారణమేనని సి ఐ.శివశంకర్ అన్నారు. నారాయణపేట పోలీస్ స్టేషన్‌లో గత సుమారు ఐదు నసంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ముగ్గురు పోలీసు కానిస్టేబు ళ్లకు శనివారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట సీఐ శివశంకర్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి వారిని శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి వారి సేవలను అభినందించారు. బదిలీపై మల్లేష్ మద్దూర్ పోలీస్ స్టేషన్‌కు, రాము కృష్ణా పోలీస్ స్టేషన్‌కు, సృజన దామరగిద్ద పోలీస్ స్టేషన్‌కు వెళ్తున్నారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణమని, ఒక ప్రాంతంలో విధులు నిర్వహించిన అనంతరం మరో ప్రాంతంలో ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం పోలీసు శాఖలో భాగమని అన్నారు. నారాయణపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన కాలంలో ముగ్గురు కానిస్టేబుళ్లు క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో పనిచేసి శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. ఎక్కడ విధులు నిర్వహించినా అదే సేవాభావంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని, చట్ట పరిరక్షణలో నిబద్ధతతో పనిచేస్తూ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. బదిలీపై వెళ్తున్న సిబ్బంది కొత్త విధి నిర్వహణ ప్రాంతంలోనూ అదే క్రమశిక్షణ, అంకితభావం, సేవా దృక్పథంతో పనిచేసి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గాయత్రి, పోలీసు సిబ్బంది పాల్గొని బదిలీపై వెళ్తున్న కానిస్టేబుళ్లకు శుభాకాంక్షలు తెలియజేశారు

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్. ఖమ్మం:పట్టుబడిన / సీజ్ చేసిన 687 కిలోల గంజాయిని దహనంమత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన సుమారు 3 కోట్ల 43 లక్షల విలువ చేసే 687.409 కిలోల ఎండు గంజాయిని కోర్టు ఆదేశాల మేరకు శాస్త్రీయ పద్ధతిలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు శనివారం తల్లాడ మండలం గోపాల్‌పేటలోని ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ లిమిటెడ్‌లో దహనం చేశారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 29 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిబంధనలు అనుగుణంగా ఈ దహనం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసీపీ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి సాగు చేసినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సి ఐ సర్వయ్య, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు పాల్గొన్నారు.

## బీఎల్వోలతో సమన్వయంగా ఓటర్ మ్యాపింగ్ చేపట్టాలి

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,

## మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్27(లోకల్ గైడ్ న్యూస్):బూత్ లెవల్ అధికారులతో (బీఎల్వోలు) సమన్వయంగా పనిచేస్తూ ఓటర్ మ్యాపింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ శ్రేణులకు సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా శనివారం 58వ డివిజన్ ఎన్జీవోస్ కాలనీ పరిధిలోని 200వ పోలింగ్ బూత్‌ను ఆయన సందర్శించారు. బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఏ) మంజులతో కలిసి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, ఇతర సవరణలు సకాలంలో పూర్తయ్యేలా బీఎల్వోలతో సమన్వయంగా పనిచేయాలని సూచించారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం పెంపొందించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్‌లో పార్టీ బలోపేతానికి ఓటర్ మ్యాపింగ్ కీలకమని పేర్కొన్న ఆయన, ప్రతి ఓటరుతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 58వ డివిజన్ బీఆర్ఎస్ స్థానిక నాయకులు ఇమ్మడి రాజు, నర్సింహారావు, స్నేహిత్, రమేష్, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిగూడలో నూతన

## ఇందిరమ్మ గృహాలనుయి ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు



అదిలాబాద్ జిల్లా జూన్ 27 (లోకల్ గైడ్)ఆదిలాబాద్ పట్టణంలోని 23వ వార్డు తాటిగూడలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు డోమటి లావణ్య, అలాగే వాంఖడే తానుబాయి -- మాధవ్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న గృహాలను రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు నూతన గృహాలను పరిశీలించి, లబ్ధిదారులను అభినందించారు. వారికి వస్త్రాలు అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ట్రాఫిక్ పోలీసుల కఠిన చర్యలు..


డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 23 మందికి రూ.2.63 లక్షల జరిమానా




లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 27:సిద్దిపేట పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ సీఐ సీహెచ్. ముత్యం రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 23 మంది, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 17 మంది పట్టుబడ్డారు. బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో 23 మందిని సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరుపరచగా, కోర్టు వారికి మొత్తం రూ. 2,63,000 జరిమానా విధించింది. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 17 మందికి రూ. 85,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ముత్యం రాజు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారులకే కాకుండా ఇతర ప్రయాణికుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఒక్కొక్కరికి రూ. 5,000 వరకు జరిమానా విధిస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని ప్రజలకు సూచించారు.

## జూలై 1న లయన్స్,

## లియో క్లబ్‌ల నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారం





లోకల్ గైడ్:ఆమనగల్లు, జూన్ 27 లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు 41వ నూతన కార్యవర్గంతో పాటు 17వ లియో క్లబ్ నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జూలై 1వ తేదీ సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు క్లబ్ పీఆర్ఓ ఎం.ఏ. పాషా తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ 41వ అధ్యక్షుడిగా ఎంగలి బాలకృష్ణ, కార్యదర్శిగా జి. శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా గంప శ్రీనివాసులు, పీఆర్ఓగా ఎం.ఏ. పాషాతో పాటు నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదే వేదికపై 17వ లియో క్లబ్ అధ్యక్షుడిగా లియో జే. శ్యాంసుందర్, కార్యదర్శిగా శశిధర్, కోశాధికారిగా ధర్మేందర్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ జి. మహేందర్ కుమార్ రెడ్డి, ఫస్ట్ మల్టిపుల్ చైర్మన్ ఎస్. నరేందర్ రెడ్డి, మాజీ జిల్లా గవర్నర్ లయన్ జి. చెన్న కిషన్ రెడ్డి, జూలూరు రమేష్ బాబు, రీజియన్ చైర్‌పర్సన్ లయన్ డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, జోన్ చైర్మన్ బండేలా రామచంద్రారెడ్డి, మాస్టర్ ఆఫ్ సెరిమనీ డాక్టర్ వి. దామోదర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు, లియో క్లబ్ సభ్యులు, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కలిగిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్లబ్ పీఆర్ఓ ఎం.ఏ. పాషా విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో మంత్రి



అదిలాబాద్ జిల్లా జూన్ 27 (లోకల్ గైడ్)బుధవారం పట్టణంలోని అంబేద్కర్ కాలనీ (వార్డు నంబర్ 31) లో జిల్లా కలెక్టర్ రాజర్షిషాతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అస్మా బేగం, రెహానా బేగం ల ఇళ్ళ పురోగతి, చెల్లింపులు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్న జిల్లా ప్రజాపాలన -ప్రగతిప్రణాళిక ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, హౌసింగ్ పిడి శంకర్, డిఈ షకీర్, పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, ఏఈ, లబ్ధిదారులు, తదితరులు

## సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జూన్ 27 ( లోకల్ గైడ్) దోమకొండ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ప్రత్యేక అధికారి, కలెక్టర్.ఈ సందర్భంగా విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ పాఠశాలలో విద్య, వసతి, ఆహారం, ఇతర సౌకర్యాలపై ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు విద్యాభ్యాసం, వసతి, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు.విద్యార్థినులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు (హెల్త్ చెకప్‌లు) నిర్వహిస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో దోమల బెడద ఎక్కువగా ఉండే నేపథ్యంలో ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా దోమతెరలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే, విద్యార్థులందరికీ యూనిఫాంలు అందజేశారా అని ఆరా తీశారు. యూనిఫాం వస్త్రం అందిన వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా కొలతలు తీసి కుట్టించి విద్యార్థులకు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నాయా అనే విషయాన్నితెలుసుకుంటూ, అలాంటి ఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.విద్యార్థులు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని సూచించారు.భోజనం చేస్తున్న విద్యార్థినులకు పోషకాహారం ప్రాముఖ్యతను వివరిస్తూ, అన్నం తక్కువగా, కూరలు, ఆకుకూరలు, పప్పు, గుడ్లు వంటి పోషకాహారం ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. వడ్డించిన కూరలను పూర్తిగా తినాలని, ఆహారాన్ని వృథా చేయకూడదని చెప్పారు.విద్యార్థులు భోజనం చేసే సమయంలో ఉపాధ్యాయులు, వార్డెన్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి ప్రతి విద్యార్థి సరైన మోతాదులో పోషకాహారం తీసుకునేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వసతి, మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

## రైతు ఆశీర్వాద సభ సిద్ధం చేస్తున్న వ్యవసాయ శాఖ



చింతకాని, జగన్నాధపురం :లోకల్ గైడ్ : చింతకాని మండలం, జగన్నాధపురం గ్రామపంచాయతీ లో:28 29 30వ తారీఖున జరగబోయే రైతు ఆశీర్వాద సభకు తరలివస్తున్న రైతు సోదరులందరికీ అన్ని సదుపాయాలు మరియు వ్యవసాయ శాఖకి ఇతర శాఖలకి సంబంధించి రైతులకి ఉపయోగపడే అన్ని విధాలైన యంత్ర పరికరాలు టెక్నాలజీకి సంబంధించిన ఎగ్జిబిషన్ కూడా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నది. ఈనెల 30వ తారీఖున క్రైస్తవ ఆశీర్వాద సభకి గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై రైతులని ఉద్దేశించి ప్రసంగించి మరియు రైతు పర్వతలని విడుదల చేస్తారు కావున ఇట్టి సభకి ఉమ్మరంగా సన్నాహాలు జరుగుతున్నాయి వ్యవసాయ శాఖ గురుతరమైన బాధ్యతతో అన్ని రకాలైన సదుపాయాలని సిద్ధం చేస్తున్న వ్యవసాయ శాఖ ఖమ్మం

## సిద్దిపేట జిల్లాలో పల్స్ పోలియోకు సర్వం సిద్ధం

### 94,321 మంది చిన్నారులకు పోలియో చుక్కలకు 568 కేంద్రలో అన్ని ఏర్పాట్లు: కలెక్టర్ కె. హైమావతి



లోకల్ గైడ్ సిద్దిపేట, జూన్ 27:జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.జిల్లా వ్యాప్తంగా 94,321 మంది అర్హులైన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 568 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం పర్యవేక్షణకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్‌రాజ్ నేతృత్వంలో 57 మంది సూపర్వైజర్లు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రామ్ అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 32 ట్రాన్సిట్ పాయింట్లను ఏర్పాటు చేయగా, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, సిమెంట్ ఫ్యాక్టరీలు, క్వారీలు, వలస కుటుంబాలు ఉన్న ప్రాంతాల్లో మొబైల్ బృందాలు ప్రత్యేకంగా పోలియో చుక్కలు వేస్తాయని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పోలియో కేంద్రాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు.ఆదివారం పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. గతంలో పోలియో చుక్కలు వేసినా మరోసారి వేయించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి మరింత పెరుగుతుందని పేర్కొంటూ, జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామపంచాయతీ, ఐసీడీఎస్, విద్యాశాఖ తదితర అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకరించాలని కలెక్టర్ కె. హైమావతి కోరారు.

# 15 రోజుల్లో పరకాలను క్లీన్ సిటీగా తీర్చిదిద్దుతాం

### 2027 డిసెంబర్ నాటికి అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణమే లక్ష్యం: ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్27(లోకల్ గైడ్ న్యూస్):పరకాల పట్టణాన్ని ప్రత్యేక కార్యాచరణతో 15 నుంచి 20 రోజుల్లో క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగు నీటి పారుదల, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.శనివారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పురపాలక సంఘం సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, కౌన్సిలర్లు



పాల్గొన్నారు.సమావేశంలో కౌన్సిలర్లు తమ వార్డుల అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, సిబ్బంది కొరత, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి సరఫరా తదితర అంశాలను ప్రస్తావించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలపై ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2027 డిసెంబర్ నాటికి పరకాల పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. స్లమ్ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ జీ ప్లస్--2 విధానంలో ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, ఇందుకు ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు.మున్సిపల్ సిబ్బంది హాజరు పర్యవేక్షణ కోసం రెండు బయోమెట్రిక్ యంత్రాలను వెంటనే కొనుగోలు చేయాలని, ప్రస్తుతం ఉన్న యంత్రాన్ని మరమ్మతు చేయించాలని ఆదేశించారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట్ల డ్రైనేజీ నిర్మాణానికి డీపీఆర్‌లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగు నీరు, డ్రైనేజీ సమస్యలు ఉన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు.ప్రతి నెల అన్ని విభాగాల పనితీరును మున్సిపల్ కమిషనర్ సమీక్షించాలని, మున్సిపల్ కార్యాలయంపై సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.సమావేశంలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల కోసం రూ.4.68 లక్షల వ్యయానికి సభ్యులు ఆమోదం తెలిపారు. అదేవిధంగా మూడు స్వచ్ఛ ఆటోల కొనుగోలు, మున్సిపల్ కార్యాలయంపై సోలార్ పవర్ ఏర్పాటు ప్రతిపాదనలకు కూడా ఆమోదం లభించింది.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిషన్ భగీరథ ద్వారా ప్రతి వార్డుకు నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని కమిషనర్‌కు ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపల్ పన్నుల వసూళ్లను 90 శాతానికి పెంచేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులు అధికంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని సూచించారు.ఎస్సీ కాలనీల్లో ఇంటి నంబర్లు లేని నివాస గృహాలకు ఇంటి నంబర్లు కేటాయించే ప్రక్రియపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్, బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి టౌన్ ప్లానింగ్, పోలీసు శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూమున్సిపల్ సిబ్బంది హాజరు కోసం రెండు బయోమెట్రిక్ యంత్రాలను కొనుగోలు చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బంది మరణం లేదా ఆరోగ్య కారణాలతో విధులు నిర్వర్తించలేని పరిస్థితుల్లో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రతి వార్డులో ప్రతిరోజూ పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, స్వచ్ఛ ఆటోలకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్సీ కాలనీల్లో ఇంటి నంబర్లు లేని ఇళ్ల అంశాన్ని రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పరిశీలించాలని తహసీల్దార్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ పవన్‌కు సూచించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఏసీపీ సతీష్ బాబు, వివిధ శాఖల అధికారులు, వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి బలోపేతంతోనే కాంగ్రెస్ విజయాలకు బాట

-- బీఎల్‌ఏల శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లోకల్ గైడ్ఆమనగల్లు, జూన్ 27 కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) కీలక పాత్ర పోషించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో పీసీసీ సభ్యుడు



అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్వకుర్తి నియోజకవర్గ బీఎల్‌ఏల శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఓటర్ల నమోదు ప్రక్రియలో బీఎల్‌ఏలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్‌చార్జి సిద్ధేశ్వర్, నియోజకవర్గ ఇన్‌చార్జి సంధ్యారెడ్డి, బీఎల్ఏ ట్రైనర్ గోని సతీష్, పీబీసీ సభ్యుడు ఠాకూర్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని మరింత పటిష్ఠం చేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, విజయ్ కుమార్, రమాదేవి, వస్పుల శ్రీశైలం, అంజయ్య గుప్తా, భట్టు కిషన్ రెడ్డి, తెల్గమల్ల జగన్, బిచ్యా నాయక్, బాల్ రెడ్డి, హరికిషన్, మానయ్య, రాహుల్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శంకర్ నాయక్, భూపతి రెడ్డి, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, గుర్రం కేశవులు, కృష్ణ నాయక్, అవ్వారి శివలింగం, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంగలి ప్రసాద్, అబ్దుల్ అలీమ్, శ్రీకాంత్, ఫరీద్, నాజర్, బాబా, అంజన్ రెడ్డి, కరీం, దేవరశెట్టి మహేష్, శ్రీధర్ నాయక్, విజయ్ రాథోడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌కు భారీ అభివృద్ధి వరాలు..



లోకల్ గైడ్ హుస్నాబాద్, జూన్ 27:హుస్నాబాద్ నియోజకవర్గానికి తెలంగాణ ప్రభుత్వం భారీ అభివృద్ధి వరాలను ప్రకటించింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హామ్) కింద 74.49 కిలోమీటర్ల మేర 8 ప్రధాన రహదారుల అభివృద్ధికి రూ.148.97 కోట్లను మంజూరు చేయడంతో పాటు అక్కన్నపేట తహసీల్దార్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి రూ.2.25 కోట్ల పరిపాలనా అనుమతి జారీ చేసింది.హనుమకొండ, కరీంనగర్, సిద్దిపేట జిల్లాల పరిధిలోని ప్రధాన రహదారుల విస్తరణ, బలోపేతం పనులు చేపట్టనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ముఖ్యంగా హుస్నాబాద్--అక్కన్నపేట రహదారికి రూ.58.91 కోట్లు, కోహెడ--దేవక్కపల్లి రహదారికి రూ.40.10 కోట్లు, ముల్కనూర్--కొహెడ రహదారికి రూ.18.53 కోట్లు కేటాయించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి.అదే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక కృషితో అక్కన్నపేట మండల కేంద్రంలో ఆధునిక సౌకర్యాలతో నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.2.25 కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రెవెన్యూ కార్యాలయాల నిర్మాణానికి రూ.263.25 కోట్లను కేటాయించిన జి.ఓలో అక్కన్నపేట కార్యాలయానికి కూడా నిధులు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి భారీ నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల్లో రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయం, వాణిజ్యం, విద్య, వైద్య సేవలకు మెరుగైన అనుసంధానం ఏర్పడుతుందని పేర్కొన్నారు.అక్కన్నపేటలో ఆధునిక తహసీల్దార్ కార్యాలయం నిర్మాణం ద్వారా ప్రజలకు వేగవంతమైన రెవెన్యూ సేవలు అందుబాటులోకి రావడంతో పాటు ప్రస్తుతం ఉన్న వసతి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ నిధుల మంజూరుపై అక్కన్నపేట మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, రైతులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మ వారి దయ వల్లే అధ్యక్షున్ని అయ్యా అధ్యక్షులు మీడిదిడ్డి అంజయ్య



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా సేవ చేసే బాగ్యాన్నిప్రసాదించిన వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మ దయ మరియు పట్టణ ప్రజల వల్ల నాకు అవకాశం కలిసి వచ్చింది అని అందుకే ముందు వారికీ ధన్యవాదములుతెలుపుతున్నట్లు అంజయ్య తెలిపారు నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనా అయనకు వాసవి యువసేన అధ్యక్షులు చెవ్వ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో అయన మాట్లాడుతూ సేవ చేసే భాగ్యం అందరికి రాదని ఆ అవకాశాన్ని తనకు అమ్మ వారు కల్పించిందని పట్టణ అమ్మ వారి ఆలయం తో పాటు పట్టణ ఆర్యవైశ్య ల ఐక్యత మరియు అభివృద్ధి కొరకు ప్రయత్నం చేస్తనని అయన అన్నారు ఈ సందర్భంగా వాసవి యువసేన సభ్యులు మరియు వాసవి జర్నలిస్ట్ సభ్యులు అయన ను ఘనంగా సన్మనించారు ఈ కార్యక్రమం లో వాసవి యువసేన గౌరవ అధ్యక్షులు డి వి నారాయణ కోశాధికారి గంధం ప్రసాద్ సభ్యులు కంచర్ల శ్యామ్ సంబు పాండు కిరణ్ బాదం పరమేష్ లీలాదర్ గుప్తా కిషోర్ రమేష్ భరత్ తదితరులు పాల్గొన్నారు

## పేదల చదువులకు ఆటంకాలు వద్దు

8 వేల కోట్ల ఫీజు బకాయిలు ఇవ్వండి రియంబర్స్మెంట్ పథకాన్ని కొనసాగించండి...

బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకాలు కలిగించకుండా ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని యధావిధిగా అమలు చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. బకాయిల మంజూరుతో పాటు పథకాన్ని కొనసాగించాలన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో శనివారం రోజున బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుల సమావేశంలో పాల్గొని ఈ సందర్భంగా దన్నోజు అరవింద్ చారి మాట్లాడుతూ విద్యార్థుల పట్ల పాలకుల చిన్న చూపు తగదన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్ పథకం లక్షలాది పేదల కుటుంబాలలో వెలుగులు తెచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి బడుగు విద్యార్థులు విదేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి ఉత్తమ పథకాన్ని ఎత్తివేసే కుట్రలకు పాల్పడటం మంచిది కాదన్నారు. ఉన్నత ఆశయంతో కాంగ్రెస్ సీఎం రాజశేఖర్ రెడ్డి తెచ్చిన ఈ సంక్షేమ పథకాన్ని అదే పార్టీకి చెందిన సీఎం ఎత్తివేయాలని ప్రయత్నించడం దురదృష్టకరమ ని వ్యాఖ్యానించారు. మూసి సుందరీకరణ, మెట్రో, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులకు నిధుల కొరత లేదా అన్న సందేహాన్ని వ్యక్తం చేసిన దన్నోజు అరవింద్ చారి మూసి మీద ఉన్న ప్రేమలో కొంతైనా బడుగు బలహీన విద్యార్థుల మీద చూపాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు. నిధుల సాకుతో ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేయాలని చూడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నిజంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలని భావిస్తే విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కొనసాగించాలని బీసీ పొలిటికల్ జెఎసి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ పట్టణ బీసీ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు గొడుగు రాజు, రమేష్, రాములు, మహేష్, ఆకాష్, తిరుపతయ్య తదితర బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## గంజి కృష్ణ జన్మదిన వేడుకల్లో భాగంగా బాలికలకు క్రీడా సామగ్రి పంపిణీ



మిడ్జిల్ జూన్ 27(లోకల్ గైడ్ ):బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు, మిడ్జిల్ మండల వ్యాపార సంఘం అధ్యక్షుడు గంజి కృష్ణ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శనివారం బీఆర్ఎస్ యువ నాయకుడు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ పవర్ తన సొంత నిధులతో కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలోని విద్యార్థినులకు క్రీడా సామగ్రిని అందజేసి తన సామాజిక సేవా భావాన్ని చాటుకున్నారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ బరిగల సుదర్శన్, మల్లాపూర్ గ్రామ సర్పంచ్ పట్నం బంగారు, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొని విద్యార్థినులకు స్పోర్ట్స్ కిట్లు, క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు.గంజి కృష్ణ జన్మదినాన్నిపురస్కరించుకునిసమాజానికిఉపయోగపడే విధంగాసేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు కొనియాడారు. యువ నాయకుడు లక్ష్మణ్ పవర్ తన సొంత డబ్బులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది హాస్టల్ విద్యార్థినులు క్రీడా సామగ్రి అందించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంజి శేఖర్, ఆచారి శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.


# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5వ ఉచిత కంటి వైద్య శిబిరం



లోకల్ గైడ్ ఆమనగల్లు: ఐక్యత ఫౌండేషన్ సౌజన్యంతో, శంకర నేత్రాలయం యు ఎస్ ఏ ఆధ్వర్యంలో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆర్థిక సహకారంతో తలకొండపల్లి మండల కేంద్రంలో జులై 4న నుండి జులై 12 వరకు 5వ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో తలకొండపల్లి మండల ప్రజలతో పాటు కల్వకుర్తి తాలూకాలోని ఆమనగల్లు, వెల్దండ, కల్వకుర్తి, మాడ్గుల, కడ్తాల్ తదితర మండలాల ప్రజలు కూడా పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవచ్చని సూచించారు. అవసరమైన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, శస్త్రచికిత్స అవసరమైన వారిని శంకర నేత్రాలయానికి తరలించి చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆమనగల్లు, వెల్దండ, కల్వకుర్తి, మాడ్గుల మండలాల్లో నిర్వహించిన నాలుగు ఉచిత కంటి వైద్య శిబిరాలు విజయవంతంగా పూర్తయ్యాయని, తలకొండపల్లిలో నిర్వహించనున్నది ఐదో శిబిరమని పేర్కొన్నారు. అనంతరం కడ్తాల్ మండలంలో కూడా శంకర నేత్రాలయం షెడ్యూల్ ప్రకారం ఆరో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిబిరానికి హాజరై ఉచిత వైద్య సేవలను పొందాలని ఐక్యత ఫౌండేషన్ నిర్వాహకులు కోరారు.

## బి .ఎల్. ఓ. బి.ఎల్.ఏ లకు ప్రజలు పూర్తి సహకారం అందించాలి.

## రహీం పాష కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



లోకల్ గైడ్ మేడ్చల్ న్యూస్,ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఓటర్ సర్వేలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని బి.ఎల్.ఆర్ లకు అవసరమైన వివరాలు అందించి పూర్తి సహకారం అందించాలని రహీం పాష కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే ఓటు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు, ఎల్లంపేట మున్సిపాలిటీలోని నూతనకల్ గ్రామంలో ఇంటింటా జరుగుతున్న సర్వేలో ప్రతి ఓటర్ పాల్గొనాలని బి.ఎల్.ఓ లకు అవసరమైన సమాచారాన్ని సక్రమంగా అందించాలని కోరారు, ఎన్యూమరేషన్ పారాలను ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు.( సర్ )సర్వేలపై అవగాహన కల్పించేందుకు అందుబాటులో ఉన్నారని సందేహాలు ఉంటే వారిని సంప్రదించాలని సూచించారు. ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు.


# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆపాలి

రూ.12 వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలిఎస్సీ, ఎస్టీ విద్యార్థుల హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమైంది: డీజీవైఎస్




కుత్బుల్లాపూర్ జూన్ 27 ( లోకల్ గైడ్ (ప్రతినిధి) రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు రూ.12,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి వేలాది మంది విద్యార్థుల విద్యాభవిష్యత్తును కాపాడాలని ఎస్సీ, ఎస్టీ విద్యార్థి యువజన సంఘం (డీజీవైఎస్) రాష్ట్ర కో-ఆర్డినేటర్ సర్దార్ సింగ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్య హక్కు చట్టం అమలులో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టినా విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ఆశించిన పురోగతి కనిపించడం లేదన్నారు. రాష్ట్రానికి ఇప్పటికీ పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రి లేకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో వేలాది మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కళాశాలల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సర్టిఫికెట్లు నిలిపివేయడం, పరీక్షలు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే తీసుకోవాల్సిన చర్యలను ఆయన ఈ విధంగా వివరించారు: ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి అడ్మిషన్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలి. ప్రైవేట్ కళాశాలలు, హాస్టళ్లలో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించాలి. కళాశాలల్లో కుల వివక్షకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రత్యేక క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించాలి. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలపై సమర్థవంతమైన నియంత్రణ వ్యవస్థను అమలు చేయాలి. విద్యార్థుల సంక్షేమం కోసం హాస్టళ్లలో విద్యాశాఖ, హోంశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల మౌలిక సదుపాయాలు, ప్రయోగశాలలు, ఆధునిక సాంకేతిక వనరులు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలను ప్రముఖ విద్యాసంస్థలకు దీటుగా అభివృద్ధి చేసి నాణ్యమైన విద్య అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేయడం, ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంటూ, సమస్యలను అణచివేయడం కాకుండా పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందుకు రావాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యా హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీజీవైఎస్ నాయకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరంగల్ కుషల్ మహోత్సవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని...




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్27(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్‌లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ కుషల్ మహోత్సవ్ -- కుషల్ భారత్, వికసిత్ భారత్ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారని తెలిపారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో హైదరాబాద్ తర్వాత



వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వరంగల్ అని పేర్కొన్నారు. ఇప్పటికే వరంగల్ విద్యా కేంద్రంగా ఎదిగిందని, రానున్న రోజుల్లో హెల్త్ హబ్, స్పోర్ట్స్ హబ్‌గా కూడా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. మామునూరు విమానాశ్రయం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల ద్వారా వరంగల్ ప్రాంతంలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయని తెలిపారు. స్థానిక యువత ఇ అవకాశాలను అందిపుచ్చుకునేలా అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఉద్యోగాలకు అవసరమైన ప్రావీణ్యం, శిక్షణను అందించడంలో ఇలాంటి కుషల్ మహోత్సవ్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, మాజీ మీజ కపిలవాయి దిలీప్,మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే, కిట్స్ కళాశాల చైర్మన్ ఓడితల సతీష్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ ను అటాచ్డ్ చేస్తూ సిపి ఉత్తర్వులు జారీ



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్27(లోకల్ గైడ్ న్యూస్): వరంగల్ కమిషన్ పరిధిలోని ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రావు ను ఏ.ఆర్ అటాచ్డ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పై పలు ఆరోపణలు రావడంతో వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి నివేదిక సమర్పించాల్సిందిగా అప్పటి వరకు ఇన్స్ స్పెక్టర్ ను ఏ.ఆర్ అటాచ్డ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

## : గ్రామాభివృద్ధికి మరో అడుగు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె. పురుషోత్తం రెడ్డి

లక్ష్మీదేవునిపల్లిలో రూ.10 లక్షలసీసీ రోడ్డు పనులకు శ్రీకారంఓ

ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అభివృద్ధి పనుల ప్రారంభం



( లోకల్ గైడ్ కొందుర్గు )కొందుర్గు మండలంలోని లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఘనంగా ప్రారంభించారు. నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ (చీ=జు+ూ) నిధులతో చేపట్టనున్న ఈ పనులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, గోవర్ధన్ గౌడ్‌లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రోడ్డు పూర్తయితే గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. గ్రామంలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభమయ్యేలా కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు ప్రజాప్రతినిధులకు లక్ష్మీదేవునిపల్లి గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామోదర్, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింలు, ప్రశాంత్, పెంటయ్య, రాజు, రవి, వార్డు సభ్యుడు రాజు, వెంకటేష్, ఉషయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఓటర్ వెరిఫికేషన్‌ను విజయవంతం చేయాలి

కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. పురుషోత్తం రెడ్డి

సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమంలోభాగంగాఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ

కొందుర్గు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ



( లోకల్ గైడ్ కొందుర్గు )ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా కొందుర్గు మండలంలోని వెంకిర్యాల, లక్ష్మీదేవుంపల్లి, అగిర్యాల, తంగళ్లపల్లి గ్రామాల్లో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలను పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకుని యూనిట్ సభ్యులు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఓటరు నమోదు, వెరిఫికేషన్ ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న ఆయన, ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్ ఇంచార్జ్ రాజు, మాజీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, గోవర్ధన్ గౌడ్, దామోదర్, వెంకటేష్ గౌడ్, నర్సింలు, ప్రశాంత్, పెంటయ్య, రవి, రాజేందర్ గౌడ్, గొల్ల శివ, బీఎల్‌వోలు జమలాపురం శాంతభాయ్, గూడెం జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

# మహిళా పోలీస్ స్టేషన్‌కై స్థల పరిశీలించిన పోలీస్ కమిషనర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్27(లోకల్ గైడ్ న్యూస్):సుబేదారి పోలీస్ స్టేషన్ అవరణలో ప్రస్తుతం వున్న మహిళా పోలీస్ స్టేషన్-1 కై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శనివారం అధికారులతో కలసి స్థల పరిశీలన చేశారు. ఇందులో భాగంగా భీమారంలోని పూర్వ సి.ఆర్.పి.ఎఫ్ క్యాంపులో పలు ప్రదేశాలను పరిశీలించారు. ఇందులో భాగంగా హన్మకొండ జిల్లా నలుమూలల నుండి వచ్చే బాధితులను త్వరితగతిన మహిళా పోలీస్ స్టేషన్ చేరుకోవడంతో పాటు, పబ్లిక్ రవాణా సౌకర్యాలు సౌలభ్యం వుండే విధంగా , నూతనంగా ఏర్పాటు మహిళా పోలీస్ స్టేషన్‌కు అవరమైన మౌళిక వసతులతో పాటు, ఇదే స్టేషన్ నందు నూతనంగా ఎర్పాటు చేయనున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రానికి అవరమైన స్థలాన్ని ఇక్కడి వచ్చే వారికి వాహన పార్కింగ్ లాంటి మొదలైన అంశాలు దృష్టిలో వుంచుకోని పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులతో క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన నిర్వహించడంతో పాటు, నిర్మాణ పనులకు పోలీస్ కమికషనర్ అధికారులతో చర్చించారు. పోలీస్ శాఖ అధీనంలోని స్థలాలను పరిశీలించిన వరంగల్ సి.పి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పోలీస్ అధికారులతో కలసి వరంగల్ గోపాలస్వామి దేవాలయం ప్రాంతంలో పూర్వ రీజినల్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌తో పాటు, కాకతీయ వైద్య కళాశాల వద్ద వున్న పోలీస్ శాఖ స్థలాన్ని పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ప్రస్తుతం వరంగల్ కమిషనరేట్ పోలీస్ విభాగం అధీనంలో వున్న ఈ స్థలాలను రాబోవు రోజుల్లో ఎవిధంగా వినియోగించుకోవాలి, ఎలాంటి నిర్మాణాలు చేపట్లాలనే అంశంపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ వెంట క్రైమ్స్ అదనపు డిసిపి బాలస్వామి, క్రైమ్స్ ఏసిపి సదయ్య, ఏ.ఆర్ ఏసిపి సురేంద్ర, కెయంసి,సిసిఎస్, మట్టెవాడ, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్,రాఘవేందర్,కరుణాకర్, సుజాత, ఆర్.ఐ సతీష్ పాల్గోన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి....

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్ ) కార్యక్రమంలో భాగంగా ఫరూక్‌నగర్ మండలంలోని రామేశ్వరం గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ )తో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహణ, ఇంటింటి సందర్శన, ఓటరు వివరాల నమోదు, సవరణల ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించి, కార్యక్రమం అమలవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ...18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా తదితర వివరాలను ఒకసారి పరిశీలించి, ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సరిచేయించుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన డిజిటల్ మరియు ఫిజికల్ సేవలను అందించేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున నియమితులైన బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఒ లు) ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటరు జాబితా ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం, వివరాలను సరిచేసుకోవడం, కొత్త ఓటర్లను చేర్చడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. “బలమైన ప్రజాస్వామ్యానికి ప్రతి ఓటు అమూల్యమైనది. ‘నా ఓటు -- నా హక్కు’ అనే భావనతో ప్రతి ఒక్కరూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్ ) కార్యక్రమంలో భాగస్వాములు కావాలి” అని రాయికల్ శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరం గ్రామ సర్పంచ్ మానస మల్లేష్, జీపీఓ భార్గవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విమల, బీఎల్‌వో జ్యోతి, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ అధ్యక్షుడు నర్సింలు, బీఎల్‌ఏలు పల్లపు రమేష్, చిన్నయ్య, యాదయ్య, రాజు, కారోబార్ శ్రీశైలం, సిద్దు, రాయికల్ అంగన్‌వాడీ టీచర్లు మమత, సుజాత, ఎర్రోల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో యువత ముందుకు రావాలి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

నిషి ఈవెంట్ మేనేజ్‌మెంట్ ప్రారంభోత్సవంలో రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు




( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్‌నగర్ పట్టణం విజయ్‌నగర్ కాలనీలో నిషి ఈవెంట్ మేనేజ్‌మెంట్ కార్యాలయాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ యజమాని సాయి రాథోడ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమని, నిషి ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ ప్రజల విశ్వాసాన్ని పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేగూరి వేణుగోపాల్, నక్కల వెంకటేష్ గౌడ్, వీరేశం, కౌన్సిలర్లు జి.టి వసంత శ్రీనివాస్, రఘునాథ్ యాదవ్, గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు ఈగ వెంకట్రామ్ రెడ్డి, నంద కిషోర్, కానుగు అనంతయ్య, యువనాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, నాయకులు లక్ష్మణ్ నాయక్, రవి యాదవ్, రాజేందర్ సింగ్, హరిబాబు, సాయి రెడ్డి, జంగరాజ్, గుండు అశోక్, శ్రీధర్ చారి, నవీన్, తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పోలియో రహిత సమాజమే మన అందరి లక్ష్యం




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూనే 27: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్నీ పురస్కరించుకొని శనివారం నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి పల్స్ పోలియో పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజశ్రీ మాట్లాడుతూ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు ) భుజంగరావు జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ పోలియో నిర్మూలనపై నిండు జీవితానికి రెండు చుక్కలు, మనందరి పంతం పోలియో అంతం ,లాంటి అవగాహన నినాదాలను చేస్తూ బస్టాండ్ మరియు తిలక్ గార్డెన్ చౌరస్తా మీదుగా డి ఐ ఓ ఆఫీసు వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికి జూన్ 28 ఆదివారం రోజున పల్స్ పోలియో చుక్కల మందును అందించాలని, ఏ ఒక్కరు తప్పిపోకుండా పకడ్బందీ ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు .జూన్ 28 ఆదివారం బూతు వద్ద ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కల మందు వేస్తారని అన్నారు. బూతు వద్ద చుక్కల మందు వేయించని చిన్నారులకు జూన్ 29 మరియు 30 తేదీలలో గృహ సందర్శన చేసి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు చుక్కల మందు అందించాలన్నారు. ఈ సందర్భంగా పోలియోపై అవగాహన కలిగించే పోస్టర్లను అడిషనల్ కలెక్టర్ ఆవిష్కరించారు . ర్యాలీ అనంతరం పోలియోనిర్ములన పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రెస్ మీట్ నిర్వహించి అనేక విషయాలు తెలియజేశారు. జిల్లాలో ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులు మొత్తం 1,91,883, వీరందరికీ ఒక 1007 బూతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణ కేంద్రాల్లో 241 బూతులను, గ్రామీణ ప్రాంతాల్లో 766 బూతులను, 37 ట్రాన్సిట్ బూతులను, 37 మొబైల్ బూతులను, 101 పర్యవేక్షణ అధికారులను, 4277 బూతు మెంబర్లను, 428 ఆరోగ్య కార్యకర్తలను, 1112 ఆశ కార్యకర్తలను,1501 అంగన్వాడీ కార్యకర్తలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం కోసం 2,11,100 పోలియో డోసుల ను అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, తాండాలు, ఇటుక బట్టీలు, భవన నిర్మాణాలు జరిగే ప్రదేశాలు, మురికివాడలలో, హై రిస్క్ ఏరియాలలో ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను తప్పిపోకుండా ప్రతి ఒక్కరికి పోలియో



చుక్కల మందు వెయ్యాలన్నారు. అదేవిధంగా అన్ని శాఖల సమన్వయంతో సహకారంతో బూతు స్థాయి నుండి ప్రతి గ్రామం, పట్టణంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జి జి హెచ్ సూపరిండెంట్ డాక్టర్ రాములు, డిఐఓ డాక్టర్ అశోక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవ్య, డాక్టర్ వెంకటేష్, వైద్యాధికారులు డాక్టర్ అజ్మతునిస, డాక్టర్ సుసేన, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ ప్రతాప్,ఎస్ ఓ రాజేశ్వర్, డిప్యూటీ డెమో దుర్గారావు, డి హెచ్ ఈలు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, మనోహర్, సలీం, హెచ్ ఇ ఓ లు గోవర్ధన్, నాగరాజు,వెంకట్ రవి ,లింభారెడ్డి ,శంకర్, రవి చందర్, శాంత కుమారి పర్యవేక్షణ అధికారులు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పేదోడి నోటికాడి అన్నం ముద్దను లాక్కుంటున్న కేంద్ర ప్రభుత్వం

మాజీ సర్పంచ్ బద్రు నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 27 :పేదోడి నోటికాడ అన్నం ముద్దను కేంద్ర ప్రభుత్వం లాక్కుంటుంది అనీ పొలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రు నాయక్ శనివారం నాడు మండల కేంద్రంలో లో కేంద్ర ప్రభుత్వన్నీ నీలాదీసినారు. నిరుపేద కుటుంబానికి అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకము అంత్యోదయ అన్న యోజన పథకము( ఏ ఏ వై ) రేషన్ కార్డు దారులకు నెలకు 35 కేజీల బియ్యం కేంద్ర ప్రభుత్వము అటల్ బిహారీ వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ఈ పథకమును ప్రారంభించిన్నారు. వికలాంగులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు భూములు లేని పూర్తి పేదవారికి ఈ పథకం కింద ప్రతి ఒక్క రేషన్ కార్డుదారునికి ఎంతమంది కుటుంబ సభ్యులు ఉన్నా సంబంధం లేకుండా ప్రతి కార్డుకి నెలకు 35 కేజీల బియ్యం పంపిణీ చేస్తూ వస్తుంది కానీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదవానికి అందించే 35 కేజీల బియ్యం కి బదులు కార్డుదారు ఒక సభ్యునికి 7 కేజీలు మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించడం చూస్తుంటే పేదవాడి నోటికాడి అన్నం ముద్దను హరిస్తోంది అని అర్థమవుతుంది ఇటువంటి చర్యలను కేంద్ర ప్రభుత్వము వెనక్కి తీసుకొని పాత పద్ధతి లాగే రేషన్ కార్డు కి 35 కేజీల బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేసినారు.

# జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కమిటీలలో ఇతర వర్గాల ఆధిపత్యం చెల్లదు

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఆరెల్లి మల్లేష్

దళిత, గిరిజన విలేకరుల హక్కుల సాధనకై హైదరాబాద్‌లో జూన్ 29న భారీ ముట్టడి

పెద్దపల్లిలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం



పెద్దపల్లి, జూన్ : 27:(లోకల్ గైడ్ )రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కమిటీలలో ఇతర సామాజిక వర్గాల ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ దళిత, గిరిజన జర్నలిస్టులను తొక్కేయాలని చూస్తే ఊరుకునేది లేదని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఆరెల్లి మల్లేష్ హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత, గిరిజన జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల రక్షణ కోసం ఈనెల 29న హైదరాబాద్‌లోని ఐ అండ్ పీఆర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు వెల్లడించారు. ఈ ఆందోళనను విజయవంతం చేయడానికి అన్ని మండలాల ప్రతినిధులు తరలిరావాలన్నారు. గత ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు దళిత, గిరిజన విలేకరులకు కార్డుల పంపిణీలో తీవ్ర అన్యాయం జరుగుతోందని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ప్రతినిధులను కుల వివక్షతో పక్కన పెడుతున్నారని ఆరోపించారు. ఈ వివక్షతను అడ్డుకోవడానికి జిల్లాలు, మండలాల నుండి సామాజిక శక్తులు, జర్నలిస్టులు కదలిరావాలన్నారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న దళిత, గిరిజన జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం విద్యా రాయితీలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ హక్కుల సాధన కోసం జరగబోయే ఆందోళనకు దళిత, గిరిజన సంఘాలు పూర్తి మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని ఆరెల్లి మల్లేష్ కోరారు. దళిత విలేకరుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తామని, కమిషనర్ ఆఫీస్ ముట్టడి ద్వారా ప్రభుత్వానికి దళిత జర్నలిస్టుల సత్తా చాటతామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఈదునూరి జైపాల్, అవునూరి సంపత్, మాచర్ల వంచి కృష్ణ, రేవెల్లి తిరుపతి పాల్గొన్నారు.

# దాతృత్వాన్ని చాటుకున్న సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ నిరుపేద షాబీర్ కుటుంబానికి 10 వేలు ఆర్థిక సహాయం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 27 : సింగరేణి(కారేపల్లి )గ్రామంలోని నిరుపేద షాబీర్ కుటుంబం ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మేదర వీర ప్రతాప్ (టోనీ) మానవతా దృక్పథంతో స్పందించారు. తన వంతు సామాజిక బాధ్యతగా ఆ కుటుంబానికి రూ.10,000 వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని నిరుపేదలు, అవసరమైన కుటుంబాలకు తనవంతు సహాయం అందించడం బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయం అందించాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ అందించిన ఆర్థిక సహాయానికి కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, కష్టకాలంలో అండగా నిలిచిన మేదర వీర ప్రతాప్ (టోనీ)కి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా సర్పంచ్ సేవా భావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల ప్రెసిడెంట్ షేక్ తాజుద్దీన్ , ప్రముఖ వ్యాపారవేత్త సురేందర్ మణియర్ , జకియా గారు , మతిన్ గారు , వార్డ్ మెంబర్ ఎండీ యాకుబ్ అలీ , యాకూబ్ పాషా , సిరజుద్దీన్ , అఫ్జర్ , రియాజ్ , అజమ్ , జావేద్ , సికిందర్ , కబీర్ , మేదరి వెంకన్న , కిరణ్ , ఎస్కె. షఫీ , స్థానికులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యతనివ్వాలి.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లాలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్



పెద్దపల్లి, జూన్ 27:(లోకల్ గైడ్ )అభ్యసన ఫలితాలు పనితీరు గ్రేడింగ్ సూచికలు, లెర్నింగ్ మేనేజ్‌మెంట్, సమర్థవంతమైన తరగతి గది బోధనపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.శనివారం పెద్దపల్లిలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, మాట్లాడుతూ, నాణ్యమైన విద్యలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. విద్యార్థులు స్వతంత్రంగా చదవడం, మాట్లాడడం నేర్చుకున్న అంశాలను సృజనాత్మకంగా వ్యక్తపరిచేలా తీర్చిదిద్దాలని కోరారు.ప్రతి పాఠశాలలో వార్షిక విద్యా ప్రణాళిక, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక,పాఠ్య ప్రణాళికలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి రెమెడియల్ బోధన అందించాలని స్పష్టం చేశారు. డిజిటల్ వనరులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదుల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలని చెప్పారు.విద్యార్థుల విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఆ సమాచారాన్ని ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో క్రమం తప్పకుండా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. శాఖ మార్గదర్శకాల ప్రకారం ఉపాధ్యాయుల బోధనా ప్రక్రియను మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అకాడమిక్ ప్యానల్ తనిఖీ బృంద సభ్యులను కలెక్టర్ పరిచయం చేయగా, హాజరైన ఉపాధ్యాయులకు అకాడమిక్ ప్లానింగ్ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సమీక్షా సమావేశానికి జిల్లా వ్యాప్తంగా 14 మండలాల నుండి సుమారు 1000 మంది ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా విద్యా శాఖా ఏఎంఓ డాక్టర్. పి.ఎం. షేక్, సెక్టోరల్ అధికారులు మల్లేశ్, జిసిడిఓ కవిత, అలోకిట్, ఆర్పీ సమీర్, ఇతర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ తండా లో ఎస్ఐఆర్ కార్యక్రమం ను పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 27 : కారేపల్లి మండలంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ భాగ్యనగర్ తండా పర్యటన లో భాగంగా ఎస్ఐఆర్ జరుగుతున్న ప్రక్రియ ను పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోని అందరికి ఓట్లు ఉండే విదంగా తగు చర్యలు తీసుకోవలసిందిగా బి ఎల్ వో లకు సూచించారు.ఈ కార్యక్రమం లో పార్టీ మహిళా రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల , మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు , భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ , గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ , సూర్య తండా సర్పంచ్ బానోత్ రాందాస్, భీముడు, భగవాన్ దాస్, సుధాకర్ , నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవం



పెద్దపల్లి, జూన్ 27: (లోకల్ గైడ్ )శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకుని హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలను ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువకులు, శివాజీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఛత్రపతి యువసేన వ్యవస్థాపకులు శివంగారి సతీష్ కుమార్, జడల సురేందర్ ప్రారంభించారు. అనంతరం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివంగారి సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, దేశభక్తి, ధర్మ పరిరక్షణ, సమర్థ పరిపాలన నేటి తరానికి ఆదర్శమని అన్నారు. యువత శివాజీ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవ, జాతీయ భావన, క్రమశిక్షణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వక్తలు శివాజీ మహారాజ్ హిందూ స్వరాజ్య స్థాపన కోసం చేసిన కృషి, రాజనీతిజ్ఞత, పరిపాలనా దూరదృష్టి, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను గుర్తుచేశారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో ఐక్యత, దేశభక్తి, విలువలు బలోపేతం అవుతాయని అభిప్రాయపడ్డారు.కార్యక్రమం సందర్భంగా హిందూ సామ్రాజ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక సాంస్కృతిక, స్ఫూర్తిదాయక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాల్గొన్న అతిథులు, యువకులను నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ పెంజర్ల రాకేష్, హన్మంతునిపేట ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, శివంగారి రాజేష్ కుమార్, రాధాస్వామి, రాజేం, మహంత్ కృష్ణ, చంద్రశేఖర్, దయాకర్, హరీష్, మహేష్, శ్రవణ్, తిరుమల్, నరేందర్, భూత్కూరి రాజేష్, మనుక శ్రీనివాస్, రెవెల్లి సందీప్, పిట్ట వినయ్, మహేష్ వంశీ, రంజిత్, మహేందర్, లక్ష్మణ్, రాము, శివ, రాకేష్, సంతోష్, సాగర్, కౌశిక్, బంటీ, బబ్లు, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే తండాల అభివృద్ధి .. రెండున్నర సంవత్సరాల్లో తండాల అభివృద్ధికి 45 కోట్ల పనులు.

వనపర్తి సెగ్మెంట్ లోని ప్రతి తండాకు సేవలాల్ ఆలయ నిర్మాణం చేపడతాం.

ఇందిరమ్మ ఆశీర్వాద స్వర్ణోత్సవ బస్సుయాత్ర కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

భారీ ఎత్తున తమ బస్సు యాత్రకు స్వాగతం పలికిన గిరిజనులు, కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన గిరిజన ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు..



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 28:కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజన తాండాలన్ని అభివృద్ధి చెందాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారట?డ్డి చెప్పారు. ఎస్టీ రిజర్వేషన్ లు కల్పించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీ ఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు చేపట్టిన బస్సు యాత్ర శనివారం కొల్లాపూర్ నుంచి వనపర్తి నియోజకవర్గానికి చేరుకుంది. బస్సు యాత్రకు వనపర్తి ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు, గిరిజనులు, ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికి పట్టణంలో బెక్ ర్యాలీ, ఊరేగింపు చేసుకుంటూ అంబేద్కర్, రాజీవ్ గాంధీ, ఇందిరా గాందీల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాల్లర్పించారు.అనంతరం రాజీవ్ చౌరస్తాలో కార్నర్ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని తండాల అభివృద్ధికి రెండున్నర సంవత్సరాలలో 45 కోట్లను మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు. అదే విధంగా ఎమ్మెల్యేలు మురళి నాయక్, బిరామచంద్రనాయక్, బాలు నాయక్, రాందాస్ నాయక్,ఎంపీ బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్సీలు శంకర్ నాయక్,రాములు నాయకులతో పాటు బేలయ్యనాయక్ రవీందర్ నాయక్ లు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన నాటి నుంచి గిరిజనుల సంక్షేమానికి పాటుపడిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తెలంగాణ రాష్ట్రంలోని గిరిజనులంతా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నారని వారు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రెండున్నర సంవత్సరాలలో గిరిజన తండాలలో ప్రతీ నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని, ఉచిత కరెంటు నిస్తోందని, రేషన్ కార్డును అందజేసి నిరుపేద గిరిజనులకు సన్నబియాని పంపిణీ చేస్తూ మూడు పూటలా భోజనాన్ని అందిస్తుందని వారన్నారు. గిరిజనులు రిజర్వేషన్ కేటాయించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను మననం చేసుకుంటూ ఈ యాత్ర చేపట్టినట్లు వారు వెల్లడించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఇంత పెద్ద ఎత్తున తమకు స్వాగతం పలికి ఈ సమావేశానికి హాజరైన మీరు ఎప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరువకూడదన్నారు.గతంలో తండాలకు వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం కూడా సరిగా లేదని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి తండాకు పటిష్టమైన తారు రోడ్లు నిర్మించుకున్నామన్నారు .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల పక్షపాతి అని గిరిజనుల అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కష్టపడుతున్నారని వారి పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, గిరిజన నాయకులు మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, సర్పంచ్ వాళ్లే నాయక్, గిరిజన గ్రామ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు, అన్ని మండలాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గాయపడిన మహిళను పరామర్శించిన దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్27(లోకల్ గైడ్ న్యూస్): బాలసముద్రం వద్ద జరుగుతున్న డ్రెయిన్ పనుల్లో ప్రభుత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా గాయపడిన విమల అనే మహిళ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా..మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ శనివారం రోజు పరామర్శించారు. ఇటీవల హనుమకొండ ప్రెస్ క్లబ్ వద్ద డ్రెయినేజీ నిర్మాణం కోసం రోడ్డును తవ్వారు. కానీ అక్కడ ఎటువంటి జాగ్రత్త చర్యలు తీసుకొని కారణంగా ప్రైవేట్ ఆస్పత్రిలో పని చేస్తున్న విమల అనే మహిళ ప్రమాదవశాత్తు-ఆ గొయ్యిలో పడగా... నడుము విరిగింది. కాగా... బాధితురాలు ప్రభుత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా తాను గాయపడ్డానని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు చేపట్టిన ప్రాంతంలో ఎటువంటి సూచికలు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కాక మరో ఇద్దరు సైతం శు క్రవారం రోజున గాయపడ్డారని తెలిపారు. మా ప్రాణాలు పోయే పరిస్థితి వచ్చాక ఈరోజు బారికేడ్లు పెట్టారని దాస్యం వినయ్ భాస్కర్ కి బాధిత మహిళ వివరించారు. కాగా బాధిత కుటుంబానికి దాస్యం వినయ్ భాస్కర్ ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు నర్సింహ రావు, తక్కళ్లపల్లి వినీల్ రావు, విజయ్, గౌస్ ఖాన్, మహేష్, శ్రీకాంత్ చారి తదితరులు ఉన్నారు.

# రాజ్యాధికార సమరభేరి సభ పోస్టర్ ఆవిష్కరణ...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జూలై 5న భువనగిరిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి బహిరంగ సభ పోస్టర్‌ను మంచిర్యాల జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కన్వీనర్ అల్లి సాగర్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి,కో కన్వీనర్ రంజిత్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి కొమ్ముల ప్రవీణ్ రాజ్ మాట్లాడుతు బహుజనుల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ సభ చారిత్రాత్మకమని అన్నారు.సామాజిక న్యాయం,రాజకీయ సాధికారత కోసం జరిగే ఈ సభకు మంచిర్యాల జిల్లా నలుమూలల నుండి నాయకులు,కార్యకర్తలు,యువత,మహిళలు,బహుజన ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రంజిత్,రవీంద్ర,మహేష్ వర్మ,దినకర్,శివ,రవీందర్,రూప,దిలీప్,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనాడు వాటాలు.. నేడుపారదర్శకత.

## - డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపికలో ర్యాండమైజేషన్‌కు ప్రాధాన్యం.

- ఆనాటి ప్రభుత్వానికీ నేటి ప్రభుత్వానికీ ప్రజలు తేడా గమనించాలి.

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



లోకల్ గైడ్/ తాండూరు:డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ర్యాండమైజేషన్ విధానాన్ని అమలు చేస్తున్నామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (బీఎంఆర్) అన్నారు.శనివారం తాండూరు పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించిన కంప్యూటరైజ్డ్ ర్యాండమైజేషన్ డ్రా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాండూరు పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం మొత్తం 8,333 దరఖాస్తులు అందగా, ప్రస్తుతం 581 ఇళ్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హుల ఎంపికలో ఎలాంటి వివక్ష, సిఫార్సులు లేదా అవినీతికి అవకాశం లేకుండా పూర్తిగా పారదర్శకంగా ర్యాండమైజేషన్ విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో కోటాలు, వాటాలు, కమిషన్లకు ప్రాధాన్యం ఇచ్చిన పరిస్థితులు కనిపించాయని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిజమైన అర్హులకు ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.తాండూరు నియోజకవర్గ గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్క రూపాయి కూడా అదనంగా ఖర్చు చేయకుండా లబ్ధిదారులకు ఇళ్లు అందుతున్నాయని, ఇది ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనమని అన్నారు.ప్రజలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, అధికారుల సూచనల మేరకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపికలో ర్యాండమైజేషన్ విధానాన్ని అమలు చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు ఉమాశంకర్ ప్రసాద్, వెంకట చారి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు, పీడీ హౌసింగ్ దశరథ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న ఓరుగల్లుకు కేటీఆర్ రాక వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్27(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ తూర్పు నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి , బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి తూర్పు పరిధిలోని 3500 మంది గులాబీ కార్యకర్తలు పాల్గొంటారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఈ సమావేశాన్ని నిర్వహించనున్నాం అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్దెత్తున హాజరు కావాలని అన్నారు.పేదలకు పంపిణీ చేసిన పట్టాలపై అవగాహన లేని కొందరు ఏది పడితే అది మాట్లాడుతున్నారని అన్నారు.నేటి కాంగ్రెస్ పాలకులు గతంలో వారి ప్రభుత్వాలు పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చిన పాపాన పోలేదు,మా పాలనలో తూర్పు నియోజకవర్గంలో 3500 పట్టాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, మేయర్‌గా ఉన్నప్పుడు పంపిణీ చేశానన్నారు. మా సోదరులు పశ్చిమ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ 5000 పైగా పట్టాలు పంపిణీ చేశారని తెలియజేశారు.జీవో నెంబర్ 58, 59కి తేడా తెలియని వారు కూడా మాట్లాడుతున్నారని అన్నారు. పేదలకు అన్యాయం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.భద్రకాళి చెరువు పనులను వెంటనే పూర్తి చేయాలిప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయి,ఇప్పటికే భద్రకాళి చెరువు పూడికతీత పనుల కారణంగా పలువురు చనిపోయారు.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారువరంగల్ నగర ప్రజల జీవనాడిగా ఉన్న భద్రకాళి చెరువు పూడికతీత పనులు నెలల తరబడి కొనసాగుతున్నప్పటికీ ఇప్పటికీ పూర్తి కాకపోవడం పట్ల మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, సమన్వయ లోపం కారణంగానే పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆయన విమర్శించారు.భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో తీవ్ర జాప్యం భద్రకాళి చెరువు పూడికతీత పనులు ప్రారంభమై చాలా నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తి కాలేదని వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా పనులు ఆశించిన వేగంతో ముందుకు సాగడం లేదన్నారు. గత ఏడాది భారీ వర్షాలు, వరదల కారణంగా పనులు నిలిచిపోయాయని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వర్షాకాలం ముగిసిన తర్వాత కూడా పనులను వేగవంతం చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పూడిక మట్టిని తరలించడంలో సాంకేతిక సమస్యలు, వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం, స్పష్టమైన కార్యాచరణ లేకపోవడం వల్ల పనులు తీవ్రంగా ఆలస్యమయ్యాయని అన్నారు. వరద నీరు బయటకు వెళ్లక నగరంలోని పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయకపోతే గత ఏడాది పరిస్థితులే మళ్లీ పునరావృతమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.భద్రకాళి చెరువులో వరుసగా జరుగుతున్న మునక ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని వినయ్ భాస్కర్ అన్నారు. తాజాగా మరో యువకుడు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని, గతంలో కూడా ఇలాంటి ఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయని విమర్శించారు.కాంట్రాక్టర్లనుండి కమిషన్‌లు తీసుకుంటున్న ప్రజాప్రతినిధులు పనుల పూర్తిపై చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు.బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేస్తున్నారని ఆయన తెలిపారు. భద్రకాళి మత్తడి గేట్లు బిగించని కారణంగా, 100 ఫీట్ల రోడ్డు అండర్ డ్రైయిన్ గేట్లు ఎత్తని కారణంగా గత ఏడాది నగరం ఈ పాలకుల నిర్లక్ష్యం కారణంగా నే మునిగింది అన్నారు.ఈ ఏడాదైనా పాలకులు ముందస్తు చర్యలు చేపట్టి నగరం మునగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ...వరంగల్ తూర్పు నియోజకవర్గ గులాబీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపేందుకు కేటీఆర్ పర్యటన దోహదపడుతుందని అన్నారు.తూర్పు పరిధిలోని 24 డివిజన్ల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రానున్నారని తెలిపారు.వచ్చిన కార్యకర్తలకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు దిడ్డి కుమారస్వామి, రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి, సీనియర్ నాయకులు పులి రజినీకాంత్, నయీమొద్దీన్, కుడా మాజీ డైరెక్టర్ మోడం ప్రవీణ్, నాయకులు నర్సింహరావు, గౌస్ ఖాన్, మూటిక రాజు యాదవ్, మనోహర్, సందీప్, వాసు, రమేష్, సంతోష్, రాజు పటేల్, సుమిత్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం... ముగ్గురు నిందితుల అరెస్ట్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రైతులను మోసం చేస్తు అధిక లాభాలు గడించడమే ధ్యేయంగా నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను మందమర్రి పోలీసులు,వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా జరిపిన తనిఖీల్లో అరెస్టు చేశారు.నిందితుల నుండి సుమారు100కిలోల నకిలీ పత్తి విత్తనాలతో పాటు,రవాణాకు ఉపయోగించిన 2ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.మందమర్రి ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి,సిబ్బందితో శనివారం ఉదయం జాతీయ రహదారి 363 అందుగులపేట్ శ్రీ కన్వెన్షన్ హాల్ సమీపంలో తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో అనుమానాస్పదంగా 2 బైక్‌లపై వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను ఆపి విచారించగా నకిలీ విత్తనాల తరలిస్తున్నట్లు తెలిపారు.పాత మంచిర్యాలకు చెందిన మాకినేని రాఘవేంద్ర,మందమర్రి కి వారికి కట్ట నరేష్,పుట్టగంటి పవన్ కుమార్ లను అరెస్టు చేసి నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నిందితుల వద్ద నుండి 100కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.అమాయకపు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.అక్రమంగా నకిలీ విత్తనాలను రవాణా చేస్తున్న ముఠాను చాకచక్యంగా పట్టుకున్న మందమర్రి ఎస్ఐ ని పోలీస్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్,రాకేష్,చైతన్య,మహేందర్,సంతోష్ లను ఉన్నతాధికారులు అభినందించారు.

## జులై 7న మాదిగల పుణ్యక్షేత్ర మహోత్సవానికి తరలి రండి..



తిరువూరు:లోకల్ గైడ్ :ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మారబత్తుల గోపాల్ మాదిగ అధ్యక్షతన స్థానిక సమైక్య ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది...ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు మానికొండ శ్రీధర్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జులై 7న ఈదుమూడి గ్రామంలో జరగబోయే మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా నుండి అత్యధికంగా మాదిగలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు....ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి వైయస్ రాజు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకపూడి వెంకటరత్నం మాదిగ, జిల్లా నాయకులు మంతెన శ్రీనివాసరావు మాదిగ, నియోజవర్గ నాయకులు వెంపాటి సురేష్ మాదిగ, మండల నాయకులు బాలమర్తి సురేష్ మాదిగ, టౌన్ నాయకులు మాదాస్ టైటస్ మాదిగ, దుబ్బాకు మురళి మాదిగ, బంక విజయ్ మాదిగ, వంగూరి వెంకటరత్నం మాదిగ, దుబ్బకు రఘు మాదిగ, బంక వసంతరావు మాదిగ, అంజిబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు...

## మహబూబాబాద్ జిల్లా బీజేపీ ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా గుగులోత్ సురేష్ నియామకం



లోకల్ గైడ్ మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం మహబూబాబాద్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా గుగులోత్ సురేష్‌ను అధికారికంగా నియమించింది. పార్టీ బలోపేతం, గిరిజన హక్కుల పరిరక్షణ, గ్రామ స్థాయిలో బీజేపీ సిద్ధాంతాల విస్తరణలో ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఈ బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.గుగులోత్ సురేష్ గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ గిరిజన యువత, రైతులు, సామాన్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో బీజేపీ సంస్థాగత బలోపేతానికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పలువురు నాయకులు అభినందించారు.ఈ సందర్భంగా గుగులోత్ సురేష్ మాట్లాడుతూ,"నాపై నమ్మకం ఉంచి జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. గిరిజన సమాజ అభివృద్ధి, యువత సాధికారత, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మరింత కృషి చేస్తాను" అని తెలిపారు.పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు గుగులోత్ సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో మహబూబాబాద్ జిల్లాలో బీజేపీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.... మార్కెట్ కమిటీలు రైతులకు అండగా నిలుస్తాయి...


బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా రత్నం సుకుమారి,వైస్ చైర్మన్‌గా ఎస్ రవీందర్ రావు లు శనివారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముందుగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.ర్యాలీ ఎఎంసి ప్రాంగణానికి చేరుకున్న అనంతరం మాజీ కేంద్ర మంత్రి,దివంగత ప్రజానేత గడ్డం వెంకటస్వామి(కాకా)విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి చేరుకుని ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని,రైతులకు గిట్టుబాటు ధర,పారదర్శకమైన సేవలు,మెరుగైన సౌకర్యాలు అందేలా వ్యవసాయ మార్కెట్ కమిటీలు సమర్థవంతంగా పనిచేస్తాయి అని ఆశాభావం వ్యక్తం చేశారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్,వైస్ చైర్మన్,కమిటీ సభ్యులు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిబద్ధతతో పనిచేస్తు ప్రజలకు అందుబాటులో ఉండాలని,మార్కెట్ కమిటీని ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దాలని సూచించారు.అనంతరం నూతన చైర్మన్,వైస్ చైర్మన్,కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి విజయవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎసిపి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు,ఎస్సైలు తిరుపతి,ఆంజనేయులు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్,పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రామచందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ మతమారి సూరిబాబు,7మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలి

### సెప్టెంబర్ 15 నాటికి తొలి విడత 3,243 ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలి -- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




హనుమకొండ టౌన్ శ్రీనివాస్ ,జూన్27(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ, వన మహోత్సవం, స్వచ్ఛ భారత్ మిషన్, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్



అధికారులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా డీఆర్‌డీఓ మేన శ్రీను ఉపాధి హామీ, వన మహోత్సవం కార్యక్రమాల అమలు పురోగతిని, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల స్థితిగతులను కలెక్టర్‌కు వివరించారు.సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వన మహోత్సవం సందర్భంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జిల్లాలో 8 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని విజయవంతంగా సాధించేందుకు మండలాల వారీగా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి గరిష్టంగా 90 రోజుల ఉపాధి కల్పించేలా పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) పరిధిలో వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల (×ఎస్ఎ) నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం బిల్లులను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్న కలెక్టర్, తొలి విడతలో మంజూరైన 3,243 గృహాల నిర్మాణాన్ని సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. నిర్మాణం పూర్తైన ప్రతి దశకు సంబంధించిన బిల్లులను ఆలస్యం లేకుండా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బిల్లుల సకాలంలో చెల్లింపులతో నిర్మాణ పనులు మరింత వేగంగా పూర్తవుతాయని చెప్పారు.జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న 2,074 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు పేర్కొంటూ, వారి అర్హతలను గెజిటెడ్ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో ధృవీకరించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. గ్రామాల్లో గుడిసెల్లో నివసిస్తున్న ఇతర అర్హులను కూడా గుర్తించి పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా రూఫ్ రీప్లేస్‌మెంట్ దశలో ఉన్న 615 మంది లబ్ధిదారుల అర్హతలను కూడా గెజిటెడ్ అధికారులతో పరిశీలించాలని పేర్కొన్నారు.నిర్మాణ దశలో ఉన్న ఇళ్లలో స్లాబ్ విస్తీర్ణం 750 చదరపు అడుగులకు మించకుండా పనులు చేపట్టేలా గృహ నిర్మాణ శాఖ ఏఈలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిర్మాణంలోని అన్ని దశలకు సంబంధించిన వెరిఫికేషన్ పెండింగ్‌లో లేకుండా వెంటనే పూర్తి చేయాలని సూచించారు.ప్రజావాణిలో అందుతున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ప్రజాపాలన పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసి, అర్హతల పరిశీలన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచించారు.ఈ సమావేశంలో ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, డీఆర్‌డీఓ మేన శ్రీను, అడిషనల్ డీఆర్‌డీఓ లక్ష్మీ ప్రసన్న, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, హౌసింగ్ డీఈ రవీందర్, పరకాల మున్సిపల్ కమిషనర్ పోతరాజు పవన్, కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఎంపీడీవోలు, గెజిటెడ్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలి... జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 37,51,40 డివిజన్ లలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను మండల తహసిల్దార్ రఫతుల్లా,అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు అందిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు.జూలై 24వరకు నిర్వహించే సమగ్ర సవరణ ఇంటింటి కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని,ఈ క్రమంలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ల వద్దకు వెళ్లిన సమయంలో ఎన్యుమరేషన్ ఫారం అందించినప్పుడు బిఎల్ఓ యాప్ లో మార్క్ చేయాలని తెలిపారు.సదరు ఓటరు ఎన్యుమరేషన్ ఫారం నింపిన తరువాత తిరిగి సేకరించి యాప్ లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. మరణించిన వారు, గ్రామం వదిలి వెళ్ళిన వారు, 2 అంతకు మించి ఎపిక్ కార్డులు కలిగి ఉండడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండేలా స్పష్టమైన జాబితా రూపొందించాలని తెలిపారు.ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత తిరిగి సేకరించి బిఎల్ఓ యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని,ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.

## గోల్డ్ మ్యాన్ సూర్య భాయ్ అరెస్ట్.

పారిపోయేందుకు ప్రయత్నించగా షాద్‌నగర్ లో అదుపులోకి తీసుకొన్న పోలీసులు.



రంగారెడ్డి బ్యూరో, ( లోకల్ గైడ్ ): గోల్డ్ మ్యాన్ సూర్య భాయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి షాద్‌నగర్ పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారు. తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటూ అమాయకులను సూర్య భాయ్ బురిడీ కొట్టించాడు. తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే.. ఏకంగా బాధితులపై కేసు పెట్టాడు. చివరకు అసలు రంగు బయటపడటంతో పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా గోల్డ్ మ్యాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. తక్కువ ధరకే బంగారం అంటూ మోసం.తక్కువ ధరకే విదేశీ బంగారం ఇస్తానంటూ అమాయకుల నుంచి సూర్య భాయ్ లక్షలాది రూపాయలను వసూలు చేసి భారీ మోసానికి తెరతీశాడు. గోల్డ్ మ్యాన్ మాటలు నమ్మి హిమాయత్‌నగర్, నీలోఫర్‌కు చెందిన బాధితులు దాదాపు రూ.30 లక్షలు ఇచ్చారు. అయితే బంగారం ఇవ్వకపోవడంతో సూర్య ఇంటికి వెళ్లిన బాధితులు.. తమ డబ్బులు తమకు తిరిగి ఇచ్చేయాలని కోరారు. దీంతో తన వద్ద ఉన్న మూడు ఐఫోన్లను ఇచ్చి వాటి విలువ రూ.10 లక్షలు అని, అలాగే రూ.20 లక్షల చెక్ ఇచ్చి బాధితులను పంపించేశాడు.అనంతరం బాధతులపైనే సూర్య భాయ్ తిరిగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను బెదిరించి ఫోన్ లాక్కెల్లారంటూ సూర్య భాయ్ పోలీసులకు తెలిపాడు. ఈ విషయంలో లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులు అసలు నిజాన్ని బయటపెట్టారు. తక్కువ ధరకే బంగారం పేరుతో సూర్య భాయ్ మోసం చేశారంటూ అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ఈ కేసును నారాయణగూడ పీఎస్‌కు బదిలీ చేశారు. అయితే అరెస్ట్ భయంతో సూర్య భాయ్ హైదరాబాద్ నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా షాద్‌నగర్‌లో పోలీసులు పట్టుకున్నారు.

## ఐ డీ ఓ సి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట జూన్ 27: నారాయణ పేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐ డి ఓ సి ) పనులను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక పరిశీలించారు. ఆర్ అండ్ బీ అధికారులతో కలిసి భవనం మొత్తం తిరిగి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ లోని కలెక్టర్ ఛాంబర్, మీటింగ్ హాల్, అదనపు కలెక్టర్, ఏ వో చాంబర్లను పరిశీలించారు. బిల్డింగ్ లోపల చాంబర్ల కు కిటికీలు, తలుపులను వెంటనే బిగించాలని, వైరింగ్, శానిటరీ పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలన్నారు. మీటింగ్ హాల్ లో ప్రొజెక్టర్, సౌండ్ సిస్టమ్, మీటింగ్ హాల్ కలరింగ్ కోసం ఇతర జిల్లాలలోని కలెక్టరేట్ భవనాలలో ఆయా మీటింగ్ హాల్స్, కలెక్టర్ ఛాంబర్ ల డిజైన్ల ను చూసి, అలాంటి వాటినే ఇక్కడ డిజైన్ చేయాలని ఆదేశించారు. అంతలోపు వుడెన్ వర్క్ ప్రారంభించాలన్నారు. అలాగే భవనం వెనుకభాగంలో దారిని ఏర్పాటు చేసి గేటును అమర్చాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. బిల్డింగ్ బయట ఆవరణలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయడానికి కుదరదని, హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఉన్నాయని అధికారులు కలెక్టర్ కు తెలపగా, ఆ స్థలాన్నీ వాహనాల పార్కింగ్ కు కేటాయించాలని, పార్కింగ్ షెడ్డు పై మహిళా సంఘాల సభ్యుల సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటు గురించి అధికారులతో ఆమె చర్చించారు. అనంతరం కలెక్టర్ బంగ్లా వెనుక భాగంలో 2 ఎకరాలలో స్థలంలో 5 కోట్ల తో కొనసాగుతున్న ఇందిరా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆ భవనంలోని మీటింగ్ హాల్, ఇతర గదులను చూశారు. భవనం బయట స్థలంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు అవకాశం ఉంటే చూడాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. భవన ఆవరణలో ఒక వైపు రహదారిని ఏర్పాటు చేసి, మిగతా స్థలంలో గ్రీనరీ ఏర్పాటు చేయాలని డీ ఆర్డీ ఓ వెంకట్ రాములు కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణ, డీ ఈ రాములు, పీ ఆర్ ఈ ఈ అశోక్ కుమార్, ఆయా శాఖల ఏ ఈ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## జూలై 5 లోగా రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలి జిల్లా వ్యవసాయ అధికారి సక్రేనాయాక్

నారాయణపేట జూన్ 27: నారాయణపేట జిల్లాలోని రైతులు వానకాలం 2026 -27 పంట కాలమునకు రైతులకు పెట్టుబడి సహాయం అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా కార్యక్రమం కింద నగదు పొందడానికి అర్హులైన రైతులందరూ జూలై 5వ తారీకు వరకు భూభారతి పోర్టల్ నందు నమోదు అయిన రైతులందరూ ఈ పథకానికి అర్హులనీ జిల్లా వ్యవసాయ అధికారి సక్రేనాయాక్ తెలిపారు.నారాయణపేట జిల్లాలో కొత్తగా నమోదు చేసుకున్న రైతులు 4372 మరియు పాత పి పి బి ఇప్పటివరకు అకౌంట్ వివరాలు ఇవ్వని రైతులు 6458 వివిధ కారణాలతో అకౌంట్లో నగదు జమ కాకుండా ఉన్న రైతులు 810 మొత్తము 11,640 మంది రైతులు అకౌంట్ నమోదు చేసుకోవడానికి అర్హులుగా ఉన్నారనీ తెలిపారు.గత సీజన్లో రైతు భరోసా పథకంలో నగదు పొందిన రైతులు ఎలాంటి అకౌంట్లు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. కొత్త పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు మాత్రమే తమ వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించి కొత్త పాస్బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ అను జులై నెల ఐదవ తేదీ లోపల సమర్పించి లబ్ధి పొందాలని కోరారు.

## అర్హత కలిగిన దివ్యాంగులకు మాత్రమే సదరం ధ్రువపత్రాలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సదరం యుడిఐడి శిబిరాల నిర్వహణలో అర్హత కలిగిన దివ్యంగులకు మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలని పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్,సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ అన్నారు.శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సదరం శిబిరాల నిర్వహణ,యుడిఐడి పోర్టల్ పార్ట్ బి వివరాల నమోదు,అటెండెన్స్ మార్కింగ్,దివ్యాంగుల హాజరు,పోర్టల్ లో వెయిటింగ్ లిస్ట్ ఉన్న వారికి వైద్య శిబిరం అసెస్మెంట్ షెడ్యూల్ కేటాయింపు అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్లు,జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతు ప్రతి నెల నిర్వహించే సదరం యుడిఐడి శిబిరాలను పారదర్శకంగా నిర్వహించాలని,అర్హత కలిగిన దివ్యాంగులకు మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేయాలని తెలిపారు.పెండింగ్ దరఖాస్తులు లేకుండా పరిష్కరించాలని,ప్రతినెల తప్పనిసరిగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని తెలిపారు.ప్రతినెల మండలానికి ఒక గ్రామం చొప్పున దివ్యాంగుల గుర్తింపు,సదరం ధ్రువపత్రం లేని వారికి మీ సేవలో నమోదు,లోకో మోటర్,ఈ ఎన్ టి,కంటి శిబిరాల నిర్వహణ,బేరా,సౌండ్ ప్రూఫ్ పరికరాల లభ్యత,వినియోగం అంశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతు మీ సేవ ద్వారా సదరం శిబిరం కొరకు అందిన దరఖాస్తులను క్రమ సంఖ్య వారీగా పరిశీలించి అభ్యర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,వైద్య పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ నియమ నిబంధనలను అమలు చేస్తున్నామని,వైద్య పరీక్షలు పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ శ్రీధర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం.

## రంగారెడ్డి జిల్లాలో నేడు పల్స్ పోలియో కు అన్ని ఏర్పాట్లు పూర్తి.



రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లాలోనేడు (ఆదివారం) నిర్వహించనున్న పల్స్ పోలియో ( రోగ నిరోధక) కార్యక్రమం కోసం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణ కుమారి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.జిల్లాలో రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం మొత్తం 16,88 పోలియో బూత్‌లు (పట్టణ ప్రాంతంలో 493, గ్రామీణ ప్రాంతంలో 1,195) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో సుమారు 4,20,911 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం పర్యవేక్షణ కోసం 167 రూట్ సూపర్వైజర్ వాహనాలు, 50 మొబైల్ బృందాలు, 53 ట్రాన్సిట్ పాయింట్లు, 55 ప్రచార వాహనాలు, 12 జిల్లా స్థాయి పర్యవేక్షణ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. 43 కోల్డ్ చైన్ కేంద్రాలు, 2,010 వ్యాక్సిన్ క్యారియర్లతో పాటు అవసరమైన ఐస్ ప్యాక్‌లు సిద్ధంగా ఉంచామన్నారు. జిల్లాలో గుర్తించిన 481 హైరిస్క్ ప్రాంతాల్లో నివసిస్తున్న 6,213 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు ప్రత్యేక బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో 6 మంది ప్రోగ్రామ్ అధికారులు, 5 మంది డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, 54 మంది వైద్యాధికారులు, 61 మంది స్టాఫ్ నర్సులు, 153 మంది సూపర్వైజర్లు, 474 మంది మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు, 1,317 మంది ఆశా కార్యకర్తలు, 1,600 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు/ఆయాలు, 604 మంది నర్సింగ్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నారని వెల్లడించారు. ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా సమీపంలోని పోలియో బూత్‌లో పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఇప్పటికే సాధారణ టీకాలు పొందిన పిల్లలకు కూడా ఈ చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయిద్దాం -- పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములమవుదామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి పి చంద్రయ్య.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారి పి చంద్రయ్య సూచించారు.శనివారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు,ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపల్స్,యు ఆర్ ఎస్ టి జి ఆర్ ఐ ఈ,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు ప్రతి పాఠశాల నుంచి అడ్మిషన్లను నమోదు చేయాలని,ఉపాధ్యాయులు,విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ హాజరు100శాతం నమోదు ఉండాలని,ప్రభుత్వ పాఠశాలలలో వసతులు పెరిగినందున విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి పాఠశాలలో నమోదు సంఖ్యను పెంపొందించాలని తెలిపారు.పాఠశాలలలో నమోదైన ప్రతి విద్యార్థికి అపార్ జనరేట్ చేయాలని,ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు అందించామని,త్వరలోనే 2జతల యూనిఫామ్స్ అందించనున్నట్లు తెలిపారు.మండల విద్యాధికారులు ప్రైవేటు పాఠశాలను తనిఖీ చేయాలని,జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలు 4 పున: ప్రారంభించామని,ప్రీ ప్రైమరీ పాఠశాలలకు త్వరలోనే ఇన్స్ట్రక్టర్లను నియమిస్తామని,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో 100శాతం నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు.విద్యార్థులను యుడైస్ ప్లస్ లో నమోదు చేయాలని,ప్రభుత్వం విద్యారంగంలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు అభ్యసించేలా విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అదనపు సంచాలకులు లలిత,సెక్టోరియల్ అధికారులు ఎం భరత్ కుమార్,కె కృష్ణమూర్తి,జె సత్తయ్య,కె విజయలక్ష్మి,ఎ రాజ్ కుమార్,ఆయా మండలాల విద్యాధికారులు,కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## చుక్కల మందు.... చక్కని భవిష్యత్

## ---- నేడు పల్స్ పోలియో కార్య క్రమాన్ని విజయవంతం చేయండి..

--- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి..



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 27 :అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాలో జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన అవగాహన ర్యాలీని శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్స్ పోలియో వ్యాధి దేశంలో చాలా సంవత్సరాల క్రితమే నిర్మూలన అయినప్పటికీ, పొరుగు దేశాల నుంచి వచ్చే వలసదారుల కారణంగా మళ్లీ వ్యాప్తి చెందే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, దీనివల్ల ఎలాంటి హాని ఉండదని తెలిపారు. జిల్లాలో గుర్తించిన 46,150 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 343 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి, దాదాపు 1,300 మంది వైద్య, ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అలాగే ప్రజలు, ప్రజాప్రతినిధులు, పత్రికా మిత్రులు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, నర్సింగ్ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన నాతరి స్వామి.




బెల్లంపల్లి (లోకల్ గైడ్) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి,వైస్ చైర్మన్ సంఘర్ష రవీందర్ రావు లు శనివారం పదవి బాధ్యతల ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి శనివారం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు చాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు టీపీసీసీ రాష్ట్ర కమిటీ సభ్యులు చిలుముల శంకర్,పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్,కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో జాతీయ స్థాయి కౌశల్ మహోత్సవ్".

నిరుద్యోగులకు ఆసరాగా కౌశల్ మహోత్సవ్,

స్కిల్ ఇండియా తెలంగాణ డైరెక్టర్ కపిలవాయి దిలీప్ కుమార్ వెల్లడి.



హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్27(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,కిట్స్ ఆవరణలోని ఆడిటోరియంలో "వరంగల్ కౌశల్ మహోత్సవ్"ఘనంగా ప్రారంభించారు.నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వానికి చెందిన 'కౌశల్ భారత్' / 'వికసిత్ భారత్' కార్యక్రమాలలో భాగంగా దీనిని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి తెలిపారు."నైపుణ్యాలను వేడుకగా జరుపుకోవడం, యువతను సాధికారత తో తీర్చిదిద్దడం, ఉజ్వల భవిష్యత్తును నిర్మించడం" అనేది ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కిల్ ఇండియా తెలంగాణ' డైరెక్టర్ కపిలవాయి దిలీప్ కుమార్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్,ఇతర ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు పొందడానికి నైపుణ్యాలు, వైఖరి, ఆటలు ముఖ్యమైన కీలక అంశాలని నొక్కి చెప్పారు. ఇది విద్యార్థులలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారి ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడుతుందన్నారు.యువత దేశ శాంతి దూతలు, మాదకద్రవ్యాలు, గంజాయి వంటి సోషల్ మీడియాకు సంబంధం లేని అంశాలకు అలవాటు పడకుండా, సరికొత్త సాంకేతికతలను ఆస్వాదించి, మెరుగైన ఉపాధి అవకాశాల కోసం యువత తప్పనిసరిగా సృజనాత్మక, భావప్రసార, ఏఐతో సహకార నైపుణ్యాలు,మంచి వైఖరిపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ ఒక విద్యా కేంద్రమని, యువత మంచి పరిజ్ఞానంతో పాటు నైపుణ్య ఆధారిత డిగ్రీని పొందాలని ఆయన సూచించారు. అంకితభావంతో పనిచేసే స్వీయ ప్రేరణే విజయానికి కీలకం అని,యువతలో సేవాభావన కొరవడిందని అన్నారు.స్కిల్ ఇండియా తెలంగాణ డైరెక్టర్ కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు మరియు శిక్షణ పొందడం కోసం అభ్యర్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం ఈ కార్యక్రమ ప్రత్యేకత అని,ఈ కార్యక్రమంలో 101 కంపెనీలు పాల్గొనగా, 6,000 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు మాట్లాడుతూ కిట్స్ వరంగల్ భారత ప్రభుత్వ ఎమ్మెస్ఎంఇ చే గుర్తింపు పొందిందని,సానుకూల దృక్పథం, మానవతా దృక్పథం నాయకత్వ నైపుణ్యాలను పెంపొందిస్తాయనీ, నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మన విద్యార్థులను సాంకేతికంగా ఉన్నతమైనవారిగా మరియు నైతికంగా బలమైనవారిగా తీర్చిదిద్దడానికి కిట్స్ వరంగల్ కృషి చేస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క అందం ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో కనిపిస్తుందనీ,ఉద్యోగం పొందడానికి యువ మనస్సులను తేలిక పరచడానికి శక్తినివ్వడం, జ్ఞానం, నైపుణ్యం, సామర్థ్యం, అత్యాధునిక సాంకేతికతలు మరియు అభిరుచితో అనుసంధానించడానికి ఇది ఒక ఉద్యోగ గొప్ప అవకాశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ ఎమ్మెస్ ఎం ఇ డైరెక్టర్ వి ఎస్. అరవింద్, వరంగల్ పోలీస్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్, రిటైర్డ్ ప్రొఫెసర్ కురాపాటి వెంకట నారాయణ, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ఓయూ. మాజీ లా డీన్ గాలి వినోద్ కుమార్, యు బి ఐ చీఫ్ మేనేజర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్ఓ, డాక్టర్ డి. ప్రభాకరాచారి తదితరులతో పాటు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి 7,000 మందికి పైగా నిరుద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు భద్రత తగ్గించి చంపాలని చూస్తున్న రేవంత్ ప్రభుత్వం.

కాంట్రాక్టర్స్ జేఏసీ అధ్యక్షుడు మంద శ్యామ్...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్27(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, తెలంగాణ రాష్ట్ర సమితి నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ యొక్క భద్రత సిబ్బందిని తగ్గించి, రేవంత్ ప్రభుత్వం ప్రాణహాని తలపెట్టాలని చూస్తుందని కాంట్రాక్టర్స్ జేఏసీ అధ్యక్షుడు మంద శ్యామ్ ఆరోపించారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంద శ్యామ్ మాట్లాడుతూ బుల్లెట్ ప్రూఫ్ వాహనం, ఎక్స్ కేటగిరి భద్రతా సిబ్బంది కలిగిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ యొక్క భద్రతను తగ్గించి అతనిపై హత్యాకుట్ర జరుగుతోందని, రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా భద్రతా తగ్గించాలనేటువంటి నిర్ణయాన్ని విరమించు కోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మిత్రుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను హత్య చేయాలని కుట్ర పన్నుతున్నారని ఈ సందర్భంగా ఆరోపించారు. భద్రతను తొలగించినట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ........ పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి..

## --- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.



వనపర్తి లోకల్ గైడ్ జూన్ 27 :వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శనివారం తన ఛాంబర్‌లో జిల్లా పరిధిలోని అన్ని మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మున్సిపాలిటీలో పారిశుధ్యం నిర్వహణ సహా పలు అంశాలపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పట్టణాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టి, దోమల వ్యాప్తి నివారణతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి అర్హులైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో ధృవీకరించి, నిజమైన అర్హులను గుర్తించే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్ఎఫ్‌బీఎస్ పథకంపై సమీక్ష నిర్వహిస్తూ, ఆయా మున్సిపాలిటీల పరిధిలో మరణించిన వారి వివరాలను సేకరించి, అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ విటోబా, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగానికి ప్రభుత్వం...

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి



లోకల్ గైడ్. ఖమ్మం.దానవాయిగూడెంలోని టి.జి.ఎస్. డబ్యూ,ఆర్.ఎస్. బాలికల జూనియర్ కళాశాలలో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మౌళిక సదుపాయాల అభివృద్ధి, మరమత్తుల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రిఖమ్మం, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసి, విద్యాసంస్థల్లో అన్ని రకాల మౌళిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని దానవాయిగూడెంలోని టి.జి.ఎస్. డబ్యూ,ఆర్.ఎస్. బాలికల జూనియర్ కళాశాలలో రూ. 2.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మౌళిక సదుపాయాల అభివృద్ధి, మరమత్తుల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న పేద కుటుంబాల విద్యార్థినీ, విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.పాఠశాల అభివృద్ధి కోసం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం చూపుతున్న కార్యదీక్ష, పట్టుదల అభినందనీయమని తెలిపారు. సాధారణంగా పనులకు పరిపాలనా అనుమతులు వచ్చిన తర్వాత సంవత్సరాల తరబడి పూర్తికాని సందర్భాలు ఎన్నో ఉంటాయని, అయితే ఈ పాఠశాలలో అధికారులు, ప్రిన్సిపాల్ సమన్వయంతో పనులను వేగంగా పూర్తి చేయడం, తమ సొంత ఇంటి పనిగా భావించి ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్‌తో పాటు మొత్తం బృందాన్ని మంత్రి అభినందించారు.ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గురుకులాల్లో విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం ద్వారా పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించామని చెప్పారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా అన్ని మౌళిక వసతులు, పోషకాహారం, అవసరమైన సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.విద్యార్థినులు ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువుపైనే పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ఆశలను నెరవేర్చేలా కృషి చేసి ఈ గురుకులాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా నిలబెట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. పాఠశాలలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, వచ్చే 15 రోజుల్లో పాఠశాల ప్రాంగణం, క్రీడా మైదానం, పరిసర ప్రాంతాలు, మిగిలిన మౌళిక సదుపాయాలను మరింత అందంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను మంత్రి ఆదేశించారు.అనంతరం పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలోని గోళ్లపాడు, తీర్థాల గ్రామాల సమీపాన ఊటవాగు తండా వద్ద రూ. 6 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న చెక్ డామ్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఇఇ బషీర్, కళాశాల ప్రిన్సిపాల్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నార

## ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గంజి కృష్ణ జన్మదిన వేడుకలు



మిడ్జిల్ జూన్ 27(లోకల్ గైడ్ ):బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గంజి కృష్ణ జన్మదిన వేడుకలను మిడ్జిల్ మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి గంజి కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూసంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గంజి కృష్ణ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. పార్టీ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో సంవత్సరాలు జరుపుకోవాలని, రాజకీయంగా అంచెలంచెలుగా ఎదుగుతూ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.జన్మదిన సందర్భంగా గంజి కృష్ణ మాట్లాడుతూ తనపై చూపుతున్న అభిమానానికి పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం, ప్రజలకు మరింత చేరువగా ఉండేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు, మాజీ ఎంపీపీ సుదర్శన్, జిల్లా నాయకులు బాలు, బంగారు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు భీమ్రాజ్, శ్రీనివాసులు, రవీంద్ర, మథిన్, భాస్కర్ నాయక్, రాఘవేందర్‌తో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు

## ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి.

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి --

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్.



లోకల్ గైడ్, షాద్ నగర్ : ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ఫరుఖ్ నగర్ మండలం అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ సూచించారు. శనివారం ఫరూక్‌నగర్ మండలం రామేశ్వరం గ్రామంలో బూత్ లెవల్ ఆఫీసర్ బి ఎల్ ఓ తో కలిసి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహణ, ఇంటింటి సందర్శన, ఓటరు వివరాల నమోదు, సవరణల ప్రక్రియ తదితర అంశాలను అయన పరిశీలించారు. కార్యక్రమం అమలవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిష్పాక్షికంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా తదితర వివరాలను ఒకసారి పరిశీలించి, ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సరిచూసుకోవాలన్నారు. ప్రజలకు అవసరమైన డిజిటల్, ఫిజికల్ సేవలను అందించేందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున నియమితులైన బూత్ లెవల్ ఏజెంట్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటరు జాబితా ఎంతో కీలకమన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం, వివరాలను సరిచేసుకోవడం, కొత్త ఓటర్లను చేర్చడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు.బలమైన ప్రజాస్వామ్యానికి ప్రతి ఓటు అమూల్యమైనదని తెలిపారు. 'నా ఓటు -- నా జన్మ హక్కు' అనే భావనతో ప్రతి ఒక్కరూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అయన అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరం గ్రామ సర్పంచ్ మానస మల్లేష్, జీపీఓ భార్గవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విమల, బీఎల్‌వో జ్యోతి, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ అధ్యక్షుడు నర్సింలు, బీఎల్ఏలు పల్లపు రమేష్, చిన్నయ్య, యాదయ్య, రాజు, కారోబార్ శ్రీశైలం, సిద్దు, రాయికల్ అంగన్‌వాడీ టీచర్లు మమత, సుజాత, ఎర్రోల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌సీసీ నూతన అధ్యక్షుడిగా మాణిక్యం ఠాగూర్



చెన్నై: తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (టీఎన్‌సీసీ) నూతన అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు మాణిక్యం ఠాగూర్(51) నియమితులయ్యారు. ఇప్పటివరకు అధ్యక్షుడిగా ఉన్న కె. సెల్వపెరుంతగై తనను టీఎన్‌సీసీ బాధ్యతల నుంచి తప్పించాలని కోరడంతో పార్టీ అధిష్టానం మాణికం ఠాగూర్‌ను కొత్త అధ్యక్షుడిగా నియమించింది. ప్రస్తుతం ఆయన విరుధునగర్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తమిళనాడులో డీఎంకే కూటమి నుంచి కాంగ్రెస్ వైదొలగిన నేపథ్యంలో మాణికం ఠాగూర్ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. తమిళనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన ఆయన జాతీయ స్థాయిలోనూ పలు రకాల బాధ్యతలను నిర్వర్తించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆయనను టీఎన్‌సీసీ నూతన అధ్యక్షుడిగా నియమించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తోంది.

### విద్యార్థి దశ నుంచే రాజకీయాలు

1975 జూన్ 1న శివగంగైలో జన్మించిన మాణికం ఠాగోర్, బెంగళూరు విశ్వవిద్యాలయం నుంచి బీఏ-ఎల్‌ఎల్బీ పట్టా పొందారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్న ఆయన, 1994లో చీూఖ× జిల్లా ప్రధాన కార్యదర్శిగా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. తర్వాత 1996లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 1997లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా, 1999లో జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎదిగారు. 2003 నుంచి 2005 వరకు ఇండియన్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయన, 2006లో కేంద్ర ఎన్నికల అథారిటీ ఛైర్మన్‌గా, 2008లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల కమిషనర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2009లో తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. పార్లమెంట్ పలు స్థాయి సంఘాల్లో సభ్యుడిగా ఉన్నారు. 2013 నుంచి 2016 వరకు పార్టీ తరపున పలు రాష్ట్రాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2017 నుంచి దాదాపు మూడేళ్ల పాటు ఏఐసీసీ కార్యదర్శి హోదాలో కర్ణాటక కాంగ్రెస్ ఇంచార్జిగా వ్యవహరించారు. 2019లో రెండోసారి ఎంపీగా గెలిచారు. 2020 నుంచి దాదాపు మూడేళ్ల పాటు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు.

## 'ప్రభుత్వ లాంఛనాలతో భాగ్యరాజ్ అంత్యక్రియలు'.. సీఎం విజయ్ ఆదేశాలు



**న్యూఢిల్లీ,:** ప్రముఖ దర్శకుడు, నటుడు భాగ్యరాజ్ అంత్యక్రియలను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని సీఎం విజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భారతీయ సినిమాకు భాగ్యరాజ్ చేసిన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒక సంతాప సందేశాన్ని విడుదల చేశారు. భాగ్యరాజ్ మరణం తమిళ చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర సాంస్కృతిక రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. దర్శకుడిగా, నటుడిగా, కథా రచయితగా సంగీత దర్శకుడిగా బహుముఖ ప్రజ్ఞ కనబరిచిన అరుదైన ప్రతిభాశాలి భాగ్యరాజ్ అని కొనియాడారు. భాగ్యరాజ్ తన విలక్షణమైన కథన శైలి, సహజమైన హాస్యం, గ్రామీణ నేపథ్యాలను వాస్తవికంగా చూపిన విధానంతో తమిళ సినిమాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు. ఆయన సినిమాలు కేవలం వినోదాన్ని పంచడమే కాకుండా, మానవ విలువలు, సామాజిక అంశాలను ప్రతిబింబించాయని సీఎం విజయ్ వివరించారు. ప్రముఖ దర్శకుడు భారతీరాజా వద్ద సహాయకుడిగా సినీ జీవితాన్ని ప్రారంభించిన భాగ్యరాజ్, 1979లో 'సువారిల్లత చిత్రంగళ్' చిత్రంతో దర్శకుడిగా పరిచయమయ్యారు. తర్వాత ఎన్నో విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించి, తమిళ ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. భాగ్యరాజ్ మృతి పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.

## కారులో మహిళను పొడిచిన యువకుడు.. నాటు బాంబు పేలి అదే కారులో సజీవ దహనం



**న్యూఢిల్లీ,:** కర్ణాటకలో దారుణ ఘటన జరిగింది. కారులో ఒక మహిళను కత్తితో పొడిచిన ఒక యువకుడు.. అనంతరం అదే కారులో నాటు బాంబు పేలి సజీవదహనమయ్యాడు. బాధిత యువతి, కారు డ్రైవర్ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన కర్ణాటకలోని తుమకూరు జిల్లాలో శనివారం జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగేంద్ర (30) అనే వ్యక్తి బెంగళూరులో శనివారం ఒక కారు బుక్ చేసుకున్నాడు. అనంతరం తన సన్నిహితురాలైన రమ్యా ఉల్లాస్ (23)ను కారులో ఎక్కించుకున్నాడు. రమ్య స్వస్థలం ఉత్తర కర్ణాటక జిల్లా. ఆమె బెంగళూరులోని సంజయ్ గాంధీ ఆస్పత్రిలో టెక్నీషియన్‌గా పని చేస్తోంది. నాగేంద్ర, రమ్య ఉల్లాస్ కలిసి కారులో అంకోలా వెళ్తున్నారు. కారు వెనుక సీట్లో కూర్చున్న ఇద్దరి మధ్యా కొంత దూరం వెళ్లిన తర్వాత వాగ్వాదం చోటు చేసుకుంది. ఇది ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో తుమకూరు జిల్లా సమీపంలోకి చేరుకోగానే రమ్యపై నాగేంద్ర కత్తితో దాడి చేశాడు. ఇదే సమయంలో ఒక నాటు బాంబుతో కూడా దాడి చేసేందుకు ప్రయత్నించాడు. దీంతో రమ్య.. వెంటనే డ్రైవర్ ప్రవీణ్‌కు విషయం చెప్పి, అప్రమత్తం చేసింది. అతడు తనపై దాడి చేశాడని, నాగేంద్ర వద్ద బాంబు కూడా ఉందని చెప్పింది. అప్పుడే ఆమె కారులోంచి బయటకు కూడా దూకేసింది. డ్రైవర్ కూడా వెంటనే కారును ఆపి పక్కకు దిగిపోయాడు. వెంటనే నాగేంద్ర కార్ డోర్ లాక్ చేసుకున్నాడు. ఆ తర్వాత అతడు తీసుకొచ్చిన నాటు బాంబు ప్రమాదవశాత్తు పేలిందో లేక అతడే పేల్చుకున్నాడో ఇంకా తెలియదు కానీ.. ఆ బాంబు పేలి మంటలు చెలరేగాయి. కారుకు మంటలు అంటుకున్నాయి. నాగేంద్ర అందులోనే సజీవ దహనమయ్యాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేశారు. నాగేంద్ర మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కారు పేలిన ఘటనలో డ్రైవర్ ప్రవీణ్‌కు కూడా గాయాలయ్యాయి. అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించిన అధికారులు చికిత్స అందిస్తున్నారు. కత్తిపోటు గాయాలైన రమ్యను కూడా తుమకూరు జిల్లా ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఫోరెన్సిక్ నిపుణులు కూడా ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరిస్తున్నారు. తుమకూరు జిల్లా ఎస్పీ కూడా ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదానికి గల కారణాలతోపాటు నాటు బాంబు ఎలా వచ్చింది అనే దానిపై విచారణ జరుపుతామన్నారు.

## 'ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే నాపై కక్ష సాధింపు'



హైదరాబాద్: తనకున్న భద్రతను తొలగించడంపై మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్‌నేత నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉద్దేశ్యపూర్వకంగానే తన భద్రతను తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసే తన భద్రతను తొలగించాయని విమర్శించారు. ప్రభుత్వాన్ని ఎండగడుతున్నందుకే తనకు భద్రతను తొలగించారన్నారు. మావోయిస్టు, నక్సల్స్, ప్రభావితా ప్రాంతాల్లో పనిచేసినందుకు తనకు హోం శాఖ భద్రతను ఇచ్చిందని, రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి ఏం చేశాడని స్పెషల్ భద్రతను ఇచ్చారని ప్రశ్నించారు. తన భద్రతను తొలగించడంపై డీజీపీకి లేఖ రాశానన్నారు. తనకు ఎలాంటి హానీ జరిగినా సీఎం రేవంత్‌రెడ్డిదే బాధ్యత వహించాలన్నారు. భద్రతను తొలగించినంత మాత్రానా ప్రజా సమస్యలపై, కాంగ్రెస్, బీజేపీ దోపిడీలు పై ప్రశ్నించను అనుకోవడం వారి మూర్ఖత్వమని హెచ్చరించారు. .

# పాస్‌పోర్టు పనికిరాదా?



ప్రపంచంలో ఏ దేశం పాస్‌పోర్టు శక్తిమంతమైందో లెక్కేసిచెప్పే హెన్లే పాస్‌పోర్టు ఇండెక్స్ (హెచ్‌పీఐ)... మన పాస్‌పోర్టు 75వ స్థానంలో ఉందంటూ ఈ ఏడాది మొదట్లో నిర్ధారించింది. 'హమ్మయ్య... నిరుటితో పోలిస్తే పదిమెట్లు పైకొచ్చాం' అని మన పౌరులు గర్వపడి ఆర్నెల్లు కాకుండానే దానికేమీ పెద్దగా విలువలేదనీ, భారత పౌరసత్వానికి అదేమీ రుజువు కాబోదనీ మన విదేశాంగ శాఖ తేల్చిచెప్పి, ఆ సంతోషంపై నీళ్లు చల్లింది. 'ఇది ఇప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు... గత పుష్కరకాలంలోని నిర్ణయం కానేకాదు. 1967 నాటి పాస్‌పోర్టు చట్టమే ఆ మాట చెప్పిం'దని సెలవిస్తోంది. గత కాలపు నిర్ణయం అయినంత మాత్రాన ఏదైనా శిరోధార్యమవుతుందా... దాన్ని సమీక్షించటం, మార్చటం అసాధ్యమా అన్న ప్రశ్నలు సహజంగానే అందరిలో తలెత్తుతున్నాయి. ఈమధ్యకాలంలో ఎన్నికల సంఘం (ఈసీ) ధర్మమా అని పౌరసత్వంపై ప్రజానీకంలో ఆందోళన బయల్దేరింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) పేరిట బిహార్‌లో మొదలై పలు రాష్ట్రాల్లో సాగిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కావలసినంత కలవరపాటును సృష్టించింది. ఇంకా సృష్టిస్తోంది. పౌరులమని నిరూపించుకునే పత్రాలు సమర్పిస్తేనే ఓటు ఉంటుందనటంవల్ల పలు రాష్ట్రాల్లో లక్షల సంఖ్యలో పౌరులు ఓటుహక్కు కోల్పోయారు. యూపీలో అలాంటివారు రెండు కోట్ల పైమాటే. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆగిపోవటం తక్షణ ప్రమాదమైతే... దేశంలో నివసించటం అసాధ్యమయ్యే స్థితి ఏర్పడటం ముమ్ముందు ఎదురయ్యే ముప్పు. ఈ దేశ పౌరులని ఈసీ నమ్మితేనే ఎవరికైనా ఓటుహక్కు లభిస్తుంది. అలాగని ఓటర్ గుర్తింపు కార్డు పౌరసత్వానికి రుజువు కాబోదని ప్రభుత్వమే చెబుతోంది. ఇప్పుడు పాస్‌పోర్టు సైతం ఆ ఖాతాలో చేరింది. పదిహేనేళ్ల క్రితం మహారాష్ట్రలోని తెంబ్లీలో ఆధార్‌ను లాంఛనంగా ప్రారంభించి నప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ కార్డే ఇకపై సర్వస్వమనీ, దాని ఆధారంగానే పథకాల వర్తింపు అయినా, పౌరుల గుర్తింపయినా వుంటుందనీ అన్నారు. నిరుపేదలకు ఏ గుర్తింపు కార్డూ లేకపోవటాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రాజెక్టు ప్రారంభించామని కూడా చెప్పారు. తీరా సర్ ప్రక్రియ సమయంలో అది చెల్లుబాటు కాబోదని ఈసీ తేల్చి చెప్పింది. అటుపై సుప్రీంకోర్టు అనుమతించిన 12 పత్రాల్లో పాస్‌పోర్టు కూడా ఉండటం చాలామందికి ఊరటనిచ్చింది. ఇప్పుడు పాస్‌పోర్టు కూడా పౌరసత్వాన్ని నిర్ధారించటానికి పనికిరాదనటం సహజంగానే ఆందోళన కలిగిస్తుంది. అవధానాల్లో ఆశువుగా పద్యం చెప్పే అవధానికి 'నిషిద్ధాక్షరి' మాటున పృచ్ఛకుడు అడుగడుగునా అడ్డుతగులుతూ, ప్రతి పదంలోనూ అక్షరాలను నిషేధిస్తూ ముప్పు తిప్పలు పెడతాడు. వీటన్నిటినీ అధిగమించి ఛందోబద్ధంగా అందమైన పద్యాన్ని అల్లటం అవధాని పద సంపదకు పరీక్ష. పౌరసత్వం విషయంలో దేశ పౌరులకు ఇలాంటి పరీక్షే ఎదురవుతోంది. ఏ పత్రం దాఖలు చేద్దామనుకున్నా అది పనికిరాదని చెప్పటం తప్ప, పనికొచ్చేదేమిటో పాలకులు నిర్ధారణగా చెప్పరు. ఇందువల్ల సామాన్యుల్లో అభద్రతా భావన ఏర్పడటం తప్ప సాధిస్తున్నదేమిటి? పాస్‌పోర్టు చట్టం సెక్షన్ 6(2)(ఏ) ఈ దేశ పౌరుడుకాని వ్యక్తికి పాస్‌పోర్టు నిరాకరించాలని స్పష్టంగా చెబుతోంది. ప్రభుత్వం జారీ చేసే పాస్‌పోర్టే వేరే దేశాలకు ప్రమాణం. దాన్నిబట్టే వీసాలు జారీ అవుతాయి. అది పనికిరాదంటే ఆ దేశాలు అడుగుపెట్టనిస్తాయా? హెచ్‌పీఐ ర్యాంకులు సాధారణమైనవేం కాదు. ప్రపంచంలో సింగపూర్ పాస్‌పోర్టును మొత్తం 192 దేశాలు గుర్తించి, వీసా అవసరం లేకుండానే తమ భూభాగాల్లో అడుగు పెట్టేందుకు అనుమతిస్తున్నాయి. అందువల్లే అది ప్రథమ స్థానంలో ఉంది. 187 దేశాల గుర్తింపుతో జపాన్, దక్షిణ కొరియాలు... 186 దేశాల గుర్తింపుతో స్వీడన్, యూఏఈలు 2, 3 స్థానాల్లో ఉన్నాయి. అలా చూస్తే మన పాస్‌పోర్టుకు 56 దేశాల గుర్తింపు మాత్రమే ఉంది. ఇతరచోట్లకు వెళ్లాలంటే వీసా కావాలి. వారు సైతం పాస్‌పోర్టు ఆధారంగానే వీసా జారీచేస్తారు. ఇప్పుడు విదేశాంగశాఖ తకరారుతో అంతర్జాతీయంగా ఎవరైనా తలుపులు మూస్తే మన పౌరుల గతేమిటి? ఎన్నో దేశాల్లో అన్నిటికీ చెల్లుబాటయ్యే కార్డు జారీ విధానం దశాబ్దాల క్రితమే అమల్లోకొచ్చింది. మనం మాత్రం అభద్రతాభావంతో పౌరులకు అడుగడుగునా సమస్యలు సృష్టిస్తున్నాం. ఇది సబబేనా?

# వచ్చే ఏడాది భారత్‌కు ట్రంప్

### భారత్, అమెరికా బంధంలో నూతన అధ్యాయం
### ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య సాన్నిహిత్యం అద్భుతం
### యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో



వాషింగ్టన్: భారత్, అమెరికా బంధంలో మరో సరికొత్త అధ్యాయం మొదలుకాబోతోంది. వచ్చే ఏడాది (2027) ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంలో పర్యటించనున్నట్లు యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో అధికారికంగా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ప్రెసిడెంట్ ట్రంప్ మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యం అత్యంత అద్భుతమైనదని కొనియాడిన రూబియో.. ఇరు దేశాల దౌత్య సంబంధాలు 'ఫెంటాస్టిక్' అంటూ అభివర్ణించారు. వాషింగ్టన్ డీసీలో ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడిన ఆయన, ఈ మెగా పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు తాను ఈ ఏడాది చివరికల్లా భారత్‌లో పర్యటించనున్నట్లు వెల్లడించారు.

### ఫైనల్ స్టేజ్‌లో ట్రేడ్ డీల్

ట్రంప్ పర్యటన కేవలం ఒక విజిట్ మాత్రమే కాదు, దీని వెనుక భారీ వాణిజ్య వ్యూహం దాగి ఉంది. గత 16 నెలల్లో మొదటిసారిగా ఫ్రాన్స్‌లోని ఎవియాన్‌లో జరిగిన జీ7 సమ్మిట్ వేదికగా మోదీ, ట్రంప్ ఇరుపక్షాల మధ్య చర్చలు జరిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చివరి దశకు చేరుకుందని రూబియో పేర్కొన్నారు. 'మేం ట్రేడ్ డీల్‌ను పూర్తి చేసేందుకు కేవలం అంగుళాల దూరంలో ఉన్నాం, ఇది చాలా సానుకూల పరిణామం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం పూర్తయితే రెండు దేశాల ఆర్థిక వ్యవస్థల్లో పెను మార్పులు రానున్నాయి.

### మోదీపై రూబియో ప్రశంసలు

ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని మార్కో రూబియో ఆకాశానికెత్తారు. తాను మోదీకి పెద్ద 'ఫ్యాన్' అని చెబుతూ, అంతర్జాతీయ వేదికపై భారతదేశ ప్రతిష్టను మోదీ సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లారని కొనియాడారు. 'మోదీ భారతదేశాన్ని ఒక గ్లోబల్ పవర్‌గా (ప్రపంచ శక్తిగా) మార్చారు' అని రూబియో వ్యాఖ్యానించారు. అలాగే, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అత్యంత కీలకమైన 'క్వాడ్' (ుబఖుఃు) కూటమి తదుపరి సమావేశం కోసం ఇరు దేశాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### ఎనర్జీ సెక్టార్‌లో మెగా పార్ట్‌నర్‌షిప్

ఇక ఇంధన రంగం పరంగా భారత్ ప్రాధాన్యతను అమెరికా ప్రత్యేకంగా గుర్తించింది. ఇంధన సరఫరాను మరింత పెంచేందుకు ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని రూబియో తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత భారీ క్రూడ్ ఆయిల్ ను శుద్ధి చేసే అరుదైన సాంకేతిక సామర్థ్యం కలిగిన కొన్ని దేశాల్లో భారతదేశం ఒకటని ఆయన ప్రశంసించారు. ఒకవేళ వచ్చే ఏడాది ట్రంప్ భారత్‌కు వస్తే, 2020 ఫిబ్రవరి తర్వాత ఆయనకు ఇదే మొదటి భారత పర్యటన అవుతుంది. అలాగే రెండోసారి వైట్ హౌస్ బాధ్యతలు చేపట్టాక ఇదే తొలి విజిట్ కానుంది.

# 'ట్రంప్ కన్నా పుతిన్ బెటర్'.. తేల్చేసిన భారతీయులు

### ప్రపంచ వ్యవహారాల్లో పుతిన్‌పైనే భారత్‌కు నమ్మకం
### పడిపోయిన అమెరికా క్రేజ్
### ప్యూ రీసెర్చ్ సర్వేలో సంచలన నిజాలు



న్యూఢిల్లీ: ప్రపంచ వ్యవహారాలను చక్కదిద్దడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కంటే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పైనే భారతీయులు ఎక్కువ నమ్మకం ఉంచారని ప్యూ రీసెర్చ్ సెంటర్ నిర్వహించిన తాజా గ్లోబల్ సర్వేలో వెల్లడయ్యింది. ఫిబ్రవరి 8 నుండి మే 13, 2026 మధ్య కాలంలో 36 దేశాల్లోని 42,151 మందిపై నిర్వహించిన ఈ అంతర్జాతీయ పోల్‌లో, ట్రంప్ నాయకత్వంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. ముఖ్యంగా అంతకుముందుతో పోలిస్తే భారతదేశంలో ట్రంప్ పట్ల నమ్మకం గణనీయంగా తగ్గడం గమనార్హం.

### రష్యా వైపే భారత్ మొగ్గు.. పుతిన్‌కు జై

ఈ సర్వే నివేదిక ప్రకారం.. అంతర్జాతీయ వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించగలరని 51 శాతం మంది భారతీయులు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై పూర్తి నమ్మకం వ్యక్తం చేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సరైన నిర్ణయాలు తీసుకోగలరని కేవలం 39 శాతం మంది భారతీయులు మాత్రమే నమ్మారు. గత ఏడాది సర్వేలో ట్రంప్‌కు భారతదేశంలో 51 శాతం మద్దతు ఉండగా, ఈసారి అది భారీగా పడిపోవడం అమెరికా విదేశాంగ విధానాలకు గట్టి ఎదురుదెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు.

### ట్రంప్ విధానాలపై భారతీయుల తీవ్ర అసంతృప్తి

భారతదేశంలో ట్రంప్ గ్రాఫ్ పడిపోవడానికి ఆయన తీసుకున్న పలు వివాదాస్పద నిర్ణయాలే కారణమని సర్వే స్పష్టం చేసింది. అంతర్జాతీయ సుంకాలు, వెనిజువెలా, ఇరాన్ సంక్షోభాల విషయంలో ట్రంప్ తీరును మెజారిటీ భారతీయులు తప్పుపట్టారు. అలాగే అమెరికా అమలు చేస్తున్న కఠినమైన వలస విధానాలను కేవలం 32 శాతం మందే సమర్థించారు. అంతర్జాతీయ సహాయక సంస్థ అయిన 'యూఎస్ఏఐడి'ని మూసివేయడం, గాజా స్ట్రిప్, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాలను డొనాల్డ్ ట్రంప్ డీల్ చేసిన విధానంపై కూడా భారతీయుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.

### ప్రపంచవ్యాప్తంగా ట్రంప్‌కు నిరాశే..


భారత్‌లోనే కాకుండా ప్రపంచంలోని 16 దేశాల్లో ట్రంప్ రేటింగ్స్ దారుణంగా పడిపోయాయి. సర్వేలో పాల్గొన్న మొత్తం దేశాల్లో 76 శాతం మంది ట్రంప్ నాయకత్వంపై తమకు ఏమాత్రం నమ్మకం లేదని తేల్చి చెప్పారు. కేవలం 23 శాతం మంది మాత్రమే ఆయనను సమర్థించారు. జర్మనీ, ఫ్రాన్స్ వంటి ఐరోపా దేశాలతో పాటు ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న దేశాల్లోనూ ట్రంప్‌కు అతి తక్కువ రేటింగ్స్ వచ్చాయి. అయితే, ఇజ్రాయెల్‌లో మాత్రం అత్యధికంగా 66 శాతం మంది ట్రంప్ నిర్ణయాలను సమర్థించడం విశేషం.

# అదిగదిగో.. నవ భద్రగిరి

## రూ. 586 కోట్లతో మాస్టర్‌ప్లాన్‌కు ప్రభుత్వ ఆమోదం

## తొలి విడతలో రూ. 200 కోట్ల నిధులతో ఆలయ విస్తరణ

## పూజాది కార్యక్రమాలతో అభివృద్ధి పనులకు శ్రీకారం



భద్రాచలం: దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రగిరి నూతన రూపు సంతరించు కోనుంది. తొలి దశలో రూ. 200 కోట్లతో ఆలయ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించగా పురాతన భవనాలు, ఆలయాల కూల్చివేతతోపాటు నిర్మాణ పనుల ప్రారంభానికి శనివారం పూజాదికాలు జరపనున్నారు. వెంటనే పనులు ప్రారంభించి వచ్చే ఏడాది జూలైలో జరిగే గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలని ప్రభు త్వం ఆదేశించింది. ఈ మేరకు టెండర్ దక్కించుకున్న నిర్మాణ సంస్థ ప్రతినిధులు, కన్సల్టెన్సీ బాధ్యులు.. ఆలయ ఈఓ దామోదర్‌రావుతో కలిసి రామాలయ పరిసర ప్రాంతాలను శుక్రవారం పరిశీలించి చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు.

### ప్రధానాలయం మినహా సమూలంగా..

16వ శతాబ్దంలో భక్త రామదాసుగా పేరుగాంచిన కంచర్ల గోపన్న భద్రాచలంలో రామాలయం నిర్మించారు. 1960లో ఆలయంలో గోపురం పనులు చేపట్టారు. అనంతరం స్వల్ప మార్పులు తప్ప ఇప్పటివరకు రామాలయ అభివృద్ధి జరగలేదు. కాలక్రమేణా భద్రాచలానికి భక్తుల రద్దీ పెరిగిన దృష్ట్యా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. అయితే రామదాసు నిర్మించిన ప్రధానాలయం మినహా ఇతర ఉపాలయాలు, పరిపాలనా భవనాలు, వంటశాలలు, పూజా మండపాలు, పార్కింగ్ జోన్లు ఇతరత్రా వసతులను జోడించేలా రూ. 586 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం లభించింది. ఇందులో తొలి విడతగా గోదావరి ఒడ్డున రూ. 75 కోట్లతో పనులు చేపట్టడంతోపాటు ఆలయ కాంప్లెక్స్ విస్తరణకు రూ. 180 కోట్లు, పరిసర ప్రాంతాల అభివృద్ధి, ఇతర కార్యాలయాల నిర్మాణానికి రూ. 96 కోట్లు కలిపి రూ. 351 కోట్ల విలువైన పనులను 2027 నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించారు. కానీ ఇందులో కాంప్లెక్స్ విస్తరణ పనుల అంచనాలను రూ. 200 కోట్లకు సవరించి చేపట్టేందుకు సిద్ధమై టెండర్ ఖరారు చేశారు. ఇతర పనులకు టెండర్లు పిలవాల్సి ఉంది. ఇక రెండో విడతగా 6 ఎకరాల స్థలంలో పార్కింగ్, ఇతర అభివృద్ధి పనులతో రూ. 108 కోట్లతో 2028 నాటికి, మూడో విడతగా భద్రాచలం టెంపుల్ టౌన్ అభివృద్ధిని రూ. 127 కోట్లతో 2029 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించారు. కాగా, ప్రధానాలయానికి ఎలాంటి మార్పులు లేకపోవడంతో భక్తుల దర్శనానికి ఆటంకం కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు.

## స్టాలిన్‌కు మరో షాక్..
## డీఎంకే కూటమి నుంచి వైదొలిగిన ఎండీఎంకే



చెన్నై: తమిళనాడు మాజీ సీఎం ఎంకే స్టాలిన్‌కు మరో షాక్ ఎదురైంది. ఆయన నేతృత్వంలోని డీఎంకేతో 9 ఏళ్లుగా కలిసి ఉన్న ఎండీఎంకే ఆ కూటమి నుంచి వైదొలగింది. పార్టీ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నది. ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ప్రభుత్వాన్ని స్వాగతించడంతో పాటు ఎన్నికల హామీల విషయంలో రాజీపడకుండా వ్యవహరించాలని ఒక తీర్మానంలో కోరింది. అవినీతి రహిత పాలన అందించాలని, మెకెదాటు డ్యామ్ ప్రాజెక్ట్ వంటి అంశాలపై తమిళనాడు హక్కులను పరిరక్షించడం వంటి వాటిపై ప్రభుత్వం దృఢంగా ఉండాలని సూచించింది. అయితే అధికార టీవీకే కూటమి వైపు ఎండీఎంకే మొగ్గుచూపుతున్నప్పటికీ అందులో చేరడం గురించి ఆమోదించిన తీర్మానాల్లో స్పష్టంగా ప్రస్తావించలేదు. కాగా, డీఎంకే కూటమి నుంచి వైదొలగడాన్ని ఎండీఎంకే సమర్థించుకున్నది. తమ పార్టీని బలహీనపరిచే ప్రయత్నాలు జరిగాయని విమర్శించింది. అలాగే తమిళనాడులో అన్నాడీఎంకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి డీఎంకే వద్ద ఒక రహస్య ప్రణాళిక ఉన్నట్లు ఆరోపించింది. ఈ పరిస్థితుల వల్ల డీఎంకే కూటమిలో కొనసాగడం అసాధ్యమని పేర్కొంది. అయితే ఎండీఎంకే ఆరోపణలను డీఎంకే ఖండించింది. అసెంబ్లీ, పార్లమెంటులో ఎండీఎంకే ప్రాతినిధ్యం పొందేలా చేసింది డీఎంకేనే అని ఆ పార్టీ నేత సయ్యద్ హఫీజుల్లా తెలిపారు. 'వంశపారంపర్య రాజకీయాలకు వ్యతిరేకంగా వైకో సాగించిన పోరాటానికి ఇది పూర్తిగా విరుద్ధం. ఎండీఎంకేలో ఆయన కుమారుడు దురై వైకోకు ఉన్నత స్థానం కల్పించడమే ఆ పార్టీ బలహీనపడటానికి కారణం' అని ఆయన అన్నారు. మరోవైపు డీఎంకే కూటమి నుంచి ఎండీఎంకే వైదొలగడంపై ఆ పార్టీలో అసమ్మతి రాజుకున్నది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే గుర్తుపై గెలిచిన ఆ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు తాము డీఎంకేతోనే కొనసాగుతామని సంకేతాలు ఇచ్చారు. సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని వారు బహిష్కరించారు. దీంతో ఎండీఎంకే అధికారికంగా టీవీకేతో జతకట్టినప్పటికీ, అధికార పార్టీ శాసనసభా బలం పెరుగదు. అలాగే ఉప ఎన్నికలకు దారితీసే పరిస్థితి కూడా ప్రస్తుతం లేనట్లు తెలుస్తున్నది.

# ఈ ఏడు రోజులే అత్యంత బలమైన ముహూర్తాలు!

హిందూ సంప్రదాయంలో ఏ పని తలపెట్టిన శుభ ముహూర్తాలు చూసుకోవడం ఆనవాయితీ. కొత్త వస్తువులు, వాహనాలు కొనాలన్నా మంచి రోజులు ఉండాల్సిందే. అలాంటిది జీవితంలో అత్యంత ప్రధానమైన వివాహాలు, గృహప్రవేశాల విషయంలో నక్షత్ర, రాశి బలాలకు సరిపడా ముహూర్తాలపై ప్రజలకు అచంచల విశ్వాసం ఉంటుంది. అయితే గత మే 14న అధిక జ్యేష్ఠమాసం ప్రారంభం కావడంతో నెల రోజులుగా శుభకార్యాలకు బ్రేక్ పడింది.



### తాళికట్టు శుభవేళ..

ఈ నెల 15తో శూన్యమాసం ముగిసింది. 16 నుంచి నిజ జ్యేష్ఠమాసం ప్రారంభమైంది. జూన్ 27, 28, జూలై 1, 2, 3, 4, 5, 8, 9 తేదీలలో అత్యంత బలమైన ముహూర్తాలు ఉన్నాయని జ్యోతిష పండితులు చెబుతున్నారు. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబర్ మాసాల్లోనూ మంచి ముహూర్తాలు ఉన్నాయని అంటున్నారు.

### వ్యాపారాలు కళకళ..

నెలరోజులుగా ముహూర్తాలు లేకపోవడంతో కల్యాణ మండపాలు, కేటరింగ్, టెంట్ హౌస్‌లు, డెకరేషన్, పూల వ్యాపారులు, పురోహితులు, బంగారం షాపులు, వస్త్రవ్యాపారులు, ఫొటోగ్రాఫర్ల వ్యాపారాలు మందగించాయి. చాలా మంది కారి?మకులకు ఉపాధి కరువైంది. జూన్ 19 నుంచి మళ్లీ సీజన్ ప్రారంభం కానుండటంతో ఈ అనుబంధ వ్యాపారాలన్నీ ఊపందుకుంటాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



### రెండు వేల వరకు వివాహాలు

నెల రోజుల తర్వాత ముహూర్తాలు మొదలవడంతో జిల్లా వ్యాప్తంగా సుమారు 2వేల వరకు పెళ్లిళ్లు జరిగే అవకాశాలు ఉన్నాయి. దీంతో వధూవరులకు కావలసిన వస్త్రాలు, పట్టుచీరలు కొనేందుకు తల్లిదండ్రులు, బంధువులు షాపులకు క్యూ కడుతున్నారు. కిరాణా దుకాణాలలో కూడా వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి.

### 'బంగారం' లాంటి చాన్స్

పెళ్లికి ముఖ్యమైనది బంగారం. దాని ఖరీదు పెరుగుతున్నా తప్పని సరిగా బంగారం పెట్టాల్సిందే. స్వర్ణాభరణాల ధరలు పెరుతున్నా పెళ్లికి అతిముఖ్యంగా కావలసిన తాళిబొట్టు, మట్టెలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీంతో కొందరు బంగారం షాపుల వద్ద చేరి వీటిని ముందుగా ఆర్డర్ ఇచ్చి చేయించుకుంటున్నారు. మరికొందరు బంగారం ముక్క కొనుగోలు చేసి తమకు తెలిసిన తయారీదారుని వద్ద వెళ్లి ఆర్డర్ ఇస్తున్నారు.


## ఆపరేషన్ టైగర్ 3.0.. షిండేవైపు 14 మంది ఎమ్మెల్యేలు..
## ఉద్ధవ్ వర్గానికి మరో ఎదురుదెబ్బ తప్పదా..?





**న్యూఢిల్లీ,:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరో భారీ కుదుపురాబోతున్నట్లు తెలుస్తోంది. ఉద్ధవ్ వర్గానికి చెందిన కొందరు శివసేన ఎమ్మెల్యేలు షిండే వర్గంలో చేరబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీన్ని ఆపరేషన్ టైగర్ 3.0గా అభివర్ణిస్తున్నారు షిండే వర్గపు నేతలు. తాజాగా షిండే వర్గంలోని శివసేనకు చెందిన మంత్రి గులాబ్‌రావ్ పాటిల్ దీనిపై శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఆపరేషన్ టైగర్ 3.0 ప్రారంభమైందన్నారు. దీనిలో భాగంగా ఉద్ధవ్ వర్గానికి చెందిన 14 మంది ఎమ్మెల్యేలు త్వరలో డిప్యూటీ సీఎం షిండే వర్గంలో చేరుతారని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉద్ధవ్ వర్గానికి చెందిన శివసేన పార్టీలో 20 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అసెంబ్లీలో ఒక పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల ఎమ్మెల్యేలు ఇతర పార్టీలో విలీనం కావొచ్చు. దీని ప్రకారం 20 మందిలో 14 మంది ఎమ్మెల్యేలు షిండే వర్గంలో చేరితే విలీనం పూర్తవుతుంది. వారికి ఫిరాయింపుల చట్టం వర్తించదు. ఇదే జరిగితే ఉద్ధవ్ శివసేనకు భారీ ఎదురుదెబ్బ తప్పదు. ప్రస్తుతం ఉద్ధవ్ శివసేన.. శరద్‌చంద్ర పవార్ ఎన్సీపీ, కాంగ్రెస్ పార్టీలతో కలిసి మహా వికాస్ అఘాడి (ఎంవీయే) కూటమిగా ఉన్నాయి. ఈ కూటమికి 60 మంది ఎమ్మెల్యేలున్నారు. ఇటీవల ఎంవీయే సమావేశం జరిగింది. అయితే, సమావేశానికి 23 మంది ఎమ్మెల్యేలు హాజరు కాలేదు. 37 మంది మాత్రమే సమావేశంలో పాల్గొన్నారు. దీంతో వీరంతా షిండే వర్గంలో చేరుతారనే ప్రచారం మొదలైంది. ఇటీవలే ఉద్ధవ్ వర్గానికి చెందిన ఆరుగురు ఎంపీలు షిండే వర్గంలో చేరారు. ఇటు ఎంపీలు, అటు ఎమ్మెల్యేలు వరుసగా పార్టీని వీడితే ఉద్ధవ్ థాక్రే వర్గానికి చెందిన శివసేన మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. అయితే, తామంతా ఐక్యంగా ఉన్నామని, పార్టీలో, కూటమిలో ఎలాంటి విబేధాలు లేవని నేతలు అంటున్నారు.ు

## తెలంగాణకు రేవంత్ అన్యాయం: హరీష్‌రావు



హైదరాబాద్: కర్ణాటకలో జరిగిన మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సీక్రెట్ సమావేశమేంటో బయటపెట్టాలంటూ మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చారిత్రక ఒప్పందం అంటున్న రేవంత్.. ఆ ఒప్పందం ఏమిటో స్పష్టత ఇవ్వాలన్నారు. "కోల్డ్ స్టోరేజ్‌లోకి వెళ్లిన గుండ్రేవుల ప్రాజెక్ట్ నేడు తెరపైకి వచ్చింది. ముఖ్యమంత్రుల సమావేశంలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని, అధికారులను బయట కూర్చోబెట్టారు. నీటి వాటాల పంపకంలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగితే ఇకపై ఊరుకునేదిలేదు ..కర్ణాటక ప్రతిపాదించిన నవేలితో పాటు, ఆంధ్రప్రదేశ్‌లోని గుండ్రేవుల ప్రాజెక్ట్ (20 టీఎంసీలు)ల వల్ల దిగువన ఉన్న తెలంగాణకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది. రేవంత్‌రెడ్డి తన అవగాహన రాహిత్యంతో దీర్ఘకాలిక రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయడంతో పాటు, రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారు" అంటూ హరీష్‌రావు మండిపడ్డారు.

## తెలంగాణ ప్రభుత్వానికి ట్రంప్ కృతజ్ఞతలు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ఓ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. యూఎస్ కాన్సులేట్ సమీపంలోని రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేయడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో స్పందించారు. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో రహదారి నామఫలకాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అమెరికా రాయబారి సెర్జియో గోర్, హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ సమక్షంలో అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం తన 'ఎక్స్' వేదికగా స్పందించిన డొనాల్డ్ ట్రంప్..'హైదరాబాద్‌లో కొత్తగా 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' ఏర్పాటు చేశారు. ఈ విధంగా గౌరవించబడిన మొట్టమొదటి అమెరికా అధ్యక్షుడిని నేనే. ధన్యవాదాలు!' అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నామకరణం ద్వారా భారత్--అమెరికా సంబంధాలు మరింత బలపడతాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. కార్యక్రమం అనంతరం అమెరికా ప్రతినిధులు కూడా ఈ నిర్ణయాన్ని సానుకూలంగా స్వాగతించినట్లు సమాచారం.

# 'ఆపరేషన్ సిందూర్' అమరుల్లో మన అగ్నివీర్

## కేంద్రం విడుదల చేసిన జాబితాలో మురళీనాయక్ పేరు

## మనసారా జోహార్లర్పిస్తున్న రాష్ట్ర ప్రజలు

## 2022లో ఆర్మీలో చేరిన వీర జవాన్

## బాల్యం నుంచి చదువు, క్రీడల్లో రాణింపు





పుట్టపర్తి: ఆపరేషన్ సిందూర్‌లో అమరుడైన ఆంధ్ర అగ్నివీర్ మురళీనాయక్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. కేంద్రం తాజాగా ప్రకటించిన అమరుల జాబితాలో ఆయన పేరు ఉండడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆయన ప్రాణత్యాగానికి మనసారా జోహార్లు అర్పిస్తున్నారు. దేశానికి మురుళీ నాయక్ చేసిన సేవలను, ఆయన వీరత్వాన్ని గుర్తుచేసుకుంటున్నారు. మురళీ నాయక్ ఆగస్టు 10, 2002న జన్మించారు. పదో తరగతి వరకు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లిలోని విజ్ఞాన్ పాఠశాలలో చదువుకున్నారు. మురళీనాయక్ 2016--17 విద్యా ఖసంవత్సరంలో పదో తరగతి పూర్తి చేశారు. బాల్యం నుంచి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేవారు. ఆయున తల్లి స్వగ్రామం నాగినాయని చెరువు తండా కావడంతో సోమందేపల్లిులోని అమ్మమ్మ వాళ్ల ఇంట్లో ఉంటూ విద్యాభ్యాసం పూర్తి చేశారు. పాఠశాల విద్య పూర్తయిన తర్వాత అనంతపురంలోని ఓ ప్రైమేటు కాలేజీలో ఇంటర్ చదివారు. ఆ తర్వాత ఆర్మీ కోచింగ్ స్కూల్‌లో చేరి ఉద్యోగం సంపాదించారు. 2022లో మురళీనాయక్ ఆర్మీలో చేరారు. అప్పటి నుంచి తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామనాయక్ దంపతులు గోరంట్ల మండలం కల్లితండాలో స్థిరపడ్డారు. తొలుత మురళీ నాయక్ అసోంలో పని చేశారు. ఆ తర్వాత కశ్మీర్‌కు బదిలీ అయ్యాురు. పహల్గాంలో పాక్ ఉగ్రవాదుల దుశ్చర్య నేపథ్యంలో 'ఆపరేషన్ సిందూర్'లో 2025 మే 8న మురళీ నాయక్ వీరమరణం పొందారు. కాల్పుల్లో చనిపోయే నాటికి మురళీ నాయక్ వయసు 22 ఏళ్లే. మురళీ వీరమరణం పొందిన మరుసటి రోజే గోరంట్ల మండలం కల్లి తండాకు భౌతికకాయాన్ని తీసుకొచ్చారు. అదేనెల 11న సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. 2025 మే 13న మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మురళీ నాుయుక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ తరఫున రూ.25 లక్షలు సాయం ప్రకటించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\